


విద్యా విధానంలో దేశంలోనే నెంబర్‌వన్

విద్య, సంక్షేమం,అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్ 7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
నల్లగొండ
శనివారం 12 ఆగస్టు 2017





రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను ఆగస్టు 15 నాటికి ఓడీఎఫ్‌కు చేర్చాలి.. అందుకు తగినట్లు అధికారులు చర్యలు తీసుకోవాలి. పరిశుభ్రతతోనే పట్టణాల సుందరీకరణ సాధ్యమవుతుంది.

● ఉన్నత స్థాయి సమీక్షలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్

..అయినా

బయటికే..

- మంత్రి ఆదేశాలకు మిగిలింది మూడు రోజులే
- లక్ష్యం దిశగా అధికారుల ప్రయత్నాలు
- ఓడీఎఫ్ డిక్లరేషన్ కోసం తహతహ
- కాగితాలకే పరిమితమైన షీ టాయిలెట్స్
- అధ్వానంగా పబ్లిక్ టాయిలెట్లు

మునిసిపాలిటీలు, పురపాలక పట్టణాలను ఆగస్టు 15వ తేదీలోగా బహిరంగ మల, మూత్ర విసర్జనరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదేశించారు. అయినా జిల్లాలో మార్పు కొద్దిమేరకే కనిపిస్తోంది. రాష్ట్రంలో మల, మూత్ర విసర్జన రహిత పట్టణ మొదటి జాబితాలో జిల్లాలో ఒక్క పట్టణంలో కూడా చోటు సంపాదించలేదు. ఏళ్లు గడుస్తున్నా మరుగుదొడ్ల నిర్మాణానికి ఇంకా దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి. అధికారులు పైపైన చర్యలు తీసుకుంటున్నారే తప్ప కింది స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహిరస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో లక్ష్యం కాస్త వెనుకబడిపోతోంది.. జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ పట్టణాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) - బహిరంగ మల మూత్ర విసర్జన నిషేధ పట్టణాలుగా డిక్లరేషన్ అయ్యేందుకు మునిసిపల్ అధికారులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన

మిర్యాలగూడ పట్టణంలో విలీనమైన శివారు ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని నివాసాలు అధికంగా ఉన్నాయి. అంతేకాక పట్టణంలోని గాంధీ నగర్, ఇస్లాంపుర, సీతారాంపురం, బంగారుగడ్డ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇళ్లల్లో మరుగుదొడ్లు ఉన్నా ఆ మరుగును డ్రైనేజీల్లో కలుపుతుండటం గమనార్హం.

వివరాలు స్ప్రెడ్‌లో...

జీఎస్టీని మోసేదెలా...

- శ్రీశైలం సొరంగమార్గం పనులపై మరింత భారం
- మరో 14.కి.మీ టన్నెల్ తవ్వకానికి మూడేళ్ల సమయం
- నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపైనా ప్రభావం



7లో

బుద్ధవనం నిర్మాణానికి
సహకరించాలి

కలెక్టర్‌ను కలిసిన వరల్డ్ బుద్ధిస్ట్ ట్రస్ట్ సభ్యులు



బుద్ధవనంలో అభివృద్ధి పనుల గురించి కలెక్టర్‌కు వివరిస్తున్న ట్రస్టుసభ్యులు 6

మల్లన్నసాగర్ మాదిరే
పరిహారం ఇవ్వాలి

నిలదీసిన చర్లగూడెం రిజర్వాయర్ బాధితులు 6

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం



సమస్యల
భాండాగారాలు

8

విజ్ఞాన భాండాగారాలుగా ఉండాల్సిన గ్రంథాలయాలు సయస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. సిబ్బంది కొరత, అరకొర పుస్తకాలు, సదుపాయాల లేమి వెరసి పాఠకులు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 67 గ్రంథాల యాలు ఉన్నాయి. మొత్తం 94 మంది ఉద్యోగులు పని చేయాల్సి ఉండగా అందులో కేవలం 34మంది మాత్రమే పని చేస్తున్నారు. మిగిలిన వారు పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ద్వారా పని చేయటం వల్ల నిర్వహణ విషయంలో ఇబ్బంది తలెత్తుతుంది.

- నిరుపయోగంగా గ్రంథాలయాలు
- అరకొరగా పుస్తకాలు
- దృష్టి సారించని ప్రభుత్వం
- అవస్థలు పడుతోన్న నిరుద్యోగులు

● నల్లగొండ కల్చరల్



సినిమా అంటే ఆ కుర్రాడికి చిన్నప్పటి నుంచి ఎంతో పిచ్చి. వాటిని ప్రాణంలాగా ఇష్టపడేవాడు. ఇంగ్లీషు సినిమాలు ఫైటింగ్ సీన్లకు ఫిదా అయ్యేవాడు. పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే కరాటేతో పాటు డ్యాన్స్ కూడా నేర్చుకున్నాడు. జానపదం, పాశ్చాత్యం అనే తేడా లేకుండా అవలీలగా చేయడం అతడి ప్రత్యేకత. స్టేజీ మీద స్టెప్ వేశాడంటే ఒకటే ఈలలు, కేరింతలే.దీంతో సినిమాలపై మక్కువ పెంచుకుని టెక్నిషియన్‌గా రాణించాలనే తపన తో 20 ఏళ్ల వయసులోనే ముంబై వెళ్లాడు. బాలీవుడ్‌లో ఎన్నో సినిమాలకు పని చేశాడు. పట్టుదల, ప్రతిభతో ప్రస్తుతం కెనడా దేశంలోని ప్రసిద్ధ వాన్‌కోవర్ ఫిల్మ్ స్కూల్‌లో పని చేసే సువర్ణావకాశాన్ని దక్కించుకున్నాడు. అతడే నిడమనూరు మండల కేంద్రానికి చెందిన కావేటి తిరుపతయ్య కుమారుడు జగదీష్.

- నిడమనూరు

కెనడాలో... తకిట తకిట



జైలవకుశ డైరెక్టర్ బాబీతో..

జగదీష్ నిడమనూరులో పదో తరగతి, మిర్యాలగూడలో ఇంటర్, తమిళనాడులో డిగ్రీ పూర్తి చేసి, యానిమేషన్, మల్టీమీడియాలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ముంబై వెళ్లి తన ప్రతిభతో బాలీవుడ్‌లో ప్రముఖ ప్రిన్స్ మూవీస్ సంస్థలో చేరా డు. ఫ్రీలాన్స్ రైటర్‌గా పని చేశాడు.

ఆదిత్య ఆడ్లాబ్‌గా ..

తర్వాత జగదీష్ తన పేరును ఆదిత్య ఆడ్లాబ్‌గా మార్చుకుని పలు సినిమాలకు కొరియోగ్రఫీతో పాటు కథా సహకారం కూడా అందించాడు. కేవలం కథలు, డ్యాన్స్‌లకే పరిమితం కాకుండా సినిమాలోని 24 ఫ్రేములపై అవగాహన పెంచుకున్నాడు. హర్మన్ బవీజా హీరోగా తెరకెక్కిన లవ్‌స్టోరీ 2050 అనే సినిమాకు పని చేసి ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. బాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ సంజయ్ లీలా బన్సాలీతో పాటు రజనీకాంత్ కుమార్తె సౌందర్యతో పని చేసే అవకాశం ఇతడికి లభించింది. టాలీవుడ్, బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ టెక్నిషియన్లు, నృత్య దర్శకులతో పరిచయాలు పెరిగాయి. డెవిల్ అనే టైటిల్‌తో ప్రీ ప్రొడక్షన్ డిజిటల్ ఫిల్మ్ సొంతగా రూపొందించి సినీ ప్రముఖులతో శభాష్‌అనిపించుకున్నాడు.

త్వరలో ప్రభుదేవా నిర్మాణంలో కోలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రానికి కథ అందించే అవకాశం అందుకున్నాడు. ఇదే తరుణంలో కెనడా దేశంలోని ప్రసిద్ధ వాన్‌కోవర్ ఫిల్మ్ స్కూల్‌లో మూడేళ్ల పాటు పని చేసేందుకు ఎంపికయ్యాడు. . దీంతో కెనడా వెళ్లేందుకు పయనమవుతున్నాడు. గ్రామీణ ప్రాంతమైన నిడమనూరుకు చెందిన యువకుడు కెనడాలోని ఫిల్మ్ ఇండస్ట్రీలో అవకాశం రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- **నిడమనూరు టూ హాలీవుడ్**
- **కెనడా వాన్‌కోవర్ ఫిల్మ్ స్కూల్‌కు ఎంపిక**
- **సినిమాలోని 24 ఫ్రేములపై అవగాహన**
- **సినిమాల్లో రాణిస్తున్న జగదీష్ (ఆదిత్య ఆడ్లాబ్)**

క్రియేటివ్ ప్రొడక్షన్ కంపెనీ స్థాపిస్తా..



సినిమా రంగంపై ఎంతో ఆసక్తి ఉంది. విదేశీ సినిమా రంగంలో స్థిరపడి క్రియేటివ్ ప్రొడక్షన్ కంపెనీ పెట్టాలన్నదే నా జీవిత లక్ష్యం. ఇంగ్లీషు సినిమాలకు పని చేసి సొంత ఇమేజ్ రావాలనే ధ్యేయంతో పనిచేస్తా. హాలీవుడ్‌లో స్థిరపడి పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు తేస్తా.

- జగదీష్ (ఆదిత్య ఆడ్లాబ్)





బోనీకపూర్‌తో జగదీష్..



శేఖర్ మాస్టర్‌తో..

షీ టీమ్స్‌తో నిరంతర నిఘా

- షీటీమ్స్ జిల్లా ఇన్‌ఛార్జి అనురాధ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీటీమ్స్ జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా పనిచేస్తున్నాయని షీటీమ్స్ జిల్లా ఇన్‌ఛార్జి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనురాధ అన్నారు. పోకిరీలు వేధిస్తే వెంటనే మహిళలు, విద్యార్థినులు షీ-టీమ్స్‌కు సమాచారమందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి ఆకతాయిలపై చర్యలు తీసుకుంటామని 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: షీటీమ్స్ పనితీరు ఎలా ఉంది?

అధికారి: మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన షీటీమ్స్ జిల్లాలో ఎంతో ప్రణాళికతో పని చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సభ్యులు పకడ్బందీగా పని చేస్తూ ఆకతాయిల ఆగడాలను అరికట్టడంలో ముందుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలోఎన్ని టీంలు పని చేస్తున్నాయి?

అధికారి: జిల్లాలో నాలుగు షీటీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయి. జిల్లా కేంద్రంతోపాటు మిర్యాలగూడ, దేవరకొండలతో పాటు మరో మొబైల్ షీటీం ఉంది. ఇది జిల్లా వ్యాప్తంగా సంచరించి ఆకతాయిలపై నిఘా పెడుతోంది.

ఆంధ్రజ్యోతి: ఆకతాయిలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: మహిళలపై వేధింపులకు పాల్పడే ఆకతాయిలపై ప్రత్యేక నిఘా పెట్టి అదుపులోకి తీసుకుంటున్నాం. మొదటి సారిగా కౌన్సెలింగ్ ఇస్తున్నాం. రెండోసారి పట్టుబడితే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి:ఏయే ప్రాంతాల్లో షీటీం సంచరిస్తాయి?

అధికారి: జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ ప్రాంతాల్లో షీటీంలు సంచరిస్తాయి. రద్దీ ప్రదేశాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యా సంస్థలు షాపింగ్ మాల్స్ వద్ద మఫ్టీలో పోలీసులు ఉంటూ ఆకతాయిలను పసిగడతారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా వేధింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు అందిదే షీటీం అక్కడి చేరుకుంటుంది.

ఆంధ్రజ్యోతి: ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయి?

అధికారి: 2016లో ఏడు కేసులు నమోదు చేసి 56 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. 2017లో మూడు కేసులు నమోదు చేసి 54 మందికి కౌన్సిలింగ్ ఇచ్చాం. 2016లో 28 అవగాహనా సదస్సులు 2017లో 26 అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి షీటీంల ప్రాధాన్యం వివరించాం.

- నల్లగొండ క్రైం


మన దేవాలయం

భక్తుల కోరికలు తీర్చే భక్తాంజనేయస్వామి



నల్లగొండ కల్చరల్: నల్లగొండ మండలం ఆర్జాలబావి గ్రామం దేవాలయంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి పొందారు. ఇక్కడి దేవాలయంలోని స్వామి వారికి 41 రోజులు భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తే పెళ్లి, ఉద్యోగం, శాంతి వంటివి కలుగుతాయని భక్తుల విశ్వాసం. గ్రామస్థులు 15 ఏళ్ల క్రితం స్వామికి నూతన ఆలయాన్ని నిర్మించారు. పాత దేవాలయంలో ఉన్న స్వామి విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఈ దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతుంది. రోడ్డు పక్కన ఈ దేవాలయం ఉండటంతో అనేక పనులు, శుభకార్యాల నిమిత్తం వెళ్లేవారు ఇక్కడ ఆగి స్వామివారిని దర్శించుకుని వెళుతున్నారు.

కష్టాలు తీర్చే స్వామి



ఆలయంలో పూజారిగా 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్నా. కష్టాలు గట్టెక్కించే దేవుడిగా ప్రసిద్ధి చెందాడు. స్వామి జయంతి ఉత్సవాలు వారం రోజుల పాటు నిర్వహిస్తాం. భక్తుల సహకారంతోనే పూజలు నిర్వహిస్తున్నా.

- సిరిప్రగడ శ్రీనివాసాచార్యులు, పూజారి

అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీ

u.d.y.o.g.a. p.a.r.v.a.m. ఉద్యోగపర్వం

తిప్పర్తి : విద్యాశాఖలో సర్వ శిక్షా అభియాన్ కింద మండల రిసోర్స్ కేంద్రాల్లో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ ఆపరేటర్లుగా 2006 నుంచి ఉమ్మడి జిల్లాలో 59మంది అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ అమలుకు నోచుకోలేదు.

ఇతర శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు 50 శాతం నుంచి 100 శాతం వరకు పెంచినప్పటికీ విద్యా శాఖలో మాత్రం అమలు చేయక పోవటంతో ఆపరేటర్లు నెలకు కేవలం రూ.12 వేలకే పని చేస్తున్నారు. ఏపీలో మాత్రం నెలకు రూ.23,500 ఇస్తున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచాలని ఆపరేటర్లు డిమాండ్ చేస్తున్నారు.

ఏపీలో మాదిరిగా జీతాలు చెల్లించాలి

మండల రిసోర్స్ కేంద్రాల్లో 12 ఏళ్లుగా అతి తక్కువ వేతనం నెలకు రూ.2500తో పని చేస్తున్నాం. ప్రస్తుతం నెలకు రూ.12 వేలు వస్తున్నాయి. తక్కువ జీతంతో కుటుంబం గడవటం కష్టంగా ఉంది. ఏపీ మాదిరిగా తెలంగాణ ప్రభు త్వం కూడా ఆపరేటర్లకు జీతాలు పెంచాలి.

- నాగభూషణాచారి, కంప్యూటర్ ఆపరేటర్

నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం

ఫ్రెండ్స్ యూత్.. స్నేహహస్తం

అమ్మనబోలు (నార్కట్‌పల్లి): ఓ వైపు చదువును కొనసాగిస్తూనే తమ వంతు బాధ్యతగా సామాజిక సేవలో నిమగ్నమవుతున్నారు. గ్రామస్థుల సంక్షేమం.. ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నారు నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన 'ఫ్రెండ్స్' యూత్ సభ్యులు. గ్రామానికి చెందిన బొడిగె భరత్‌గౌడ్ అధ్యక్షుడిగా 2012 సంవత్సరంలో ఏర్పాటైన ఈ యూత్ సభ్యుల సంఖ్య 40కి చేరి 2013లో రిజిస్టర్ అయింది. కేవలం పేరు కోసమో కాకుండా యూత్ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సొంత డబ్బులు వెచ్చించి జడ్పీహెచ్ఎస్‌కు వెల్ల వేయించారు. ఓటు అనే ఆయుధంపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. సమాజాన్ని మూఢ విశ్వాసాల నుంచి మేల్కొలిపే నినాదాలను గోడలపై రాయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం శ్రమదానం చేశారు. హరితహారం కోసం మొక్కలు నాటారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి ఇసుక వనరులను వాడుకోవాలని సంఘం ఫ్రెండ్స్ యూత్ సూచించింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు చేయూతనందించింది.



మొక్క నాటుతున్న యూత్ సభ్యులు

కూలిన చెట్టు- తప్పిన ప్రమాదం



రోడ్డుపై కూలిన చెట్టు కొమ్మలు నరుకుతున్న విద్యార్థులు

కట్టంగూరు: రెండు రోజుల పాటు కురిసిన ముసురుకు నానిన ఓ చెట్టు శుక్రవారం అకస్మాత్తుగా కూలి రహదారిపై అడ్డంగా పడింది. ఆ సమయంలో అక్కడ ఏ వాహనాలు లేనందున పెను ప్రమాదం తప్పింది. మండలంలోని కురుమర్తి-సత్యనారాయణపురం గ్రామాల మధ్య రోడ్డు పక్కన పొలంలో ఉన్న పెద్దచెట్టు ఉన్నట్టుండి రోడ్డుపై అడ్డంగా పడింది. ఇది కూలిన కొద్దినిమిషాల్లోనే శాలిగౌరారం మండలం గురజాల నుంచి నల్లగొండకు వెళ్తున్న ఆర్టీసీ అక్కడికి వచ్చింది. బస్సుకు చెట్టు అడ్డంగా ఉండటంతో ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులు, ప్రయాణికులు, బస్సు డ్రైవర్, కండక్టర్‌లు పక్కనే ఉన్న గ్రామంలోకి వెళ్లి గొడ్డళ్లను తీసుకువచ్చారు. గంటన్నరపాటు శ్రమించి చెట్టు కొమ్మలను నరికి మార్గాన్ని సుగమం చేశారు. చెట్టు కూలడంతో రెండు గంటలపాటు ఈ దారిపై రాకపోకలు స్తంభించాయి. చెట్టు కూలే సమయానికి అక్కడ వాహనాలు, పాదాచారులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

'భూముల కొనుగోలుపై విచారణ చేయాలి'

చిట్యాల: మండలంలోని వెలిమినేడులో రాంకీ సంస్థ రైతుల నుంచి అక్రమంగా వసూళ్లు చేసిన భూములపై విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు,తహసీల్దార్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ భూ అక్రమ కొనుగోలుపై సమగ్ర విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండా శ్రీశైలం, అవిశెట్టి శంకరయ్య, కత్తుల లింగస్వామి, నాతి వెంకటరామయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లోడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి బొడిగె సైదులు, దుబ్బవి ఘ్నేశ్వర్, జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.



జేసీకి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఆథరైజ్డ్ కంపెనీ ఉత్పత్తులనే డీలర్లు విక్రయించాలి: ఏడీఏ

నార్కట్‌పల్లి: క్రిమిసంహారక రసాయనాలు, ఎరువులను విక్రయించే డీలర్లు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఏడీఏ ఏ.శ్రీధర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం నార్కట్‌పల్లిలోని పలు ఎరువులఆయన తనిఖీ చేశారు. కల్తీ ఎరువులు, రసాయనాలతో రైతులు నష్టపోతున్న దృష్ట్యా డీలర్లు ఆథరైజ్డ్ కంపెనీల ఉత్పత్తులనే విక్రయించాలని సూచించారు డీలర్ల దుకాణాల్లోని నిల్వ రికార్డులను తనిఖీ చేశారు. ధరల పట్టికను షాపులో ప్రదర్శించాలన్నారు. ఏడీఏ వెంట ఏవో వై.గిరిప్రసాద్ ఉన్నారు.



నార్కట్‌పల్లిలో దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ

జూదరుల అరెస్టు

● రూ.29,500 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం

కట్టంగూరు: మండలంలోని దుగునెల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు దాడి చేసి ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి రూ.29,500 నగదును, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కట్టంగూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ విశ్వప్రసాద్ వివరాలను వెల్లడించారు. గ్రామ శివారులోని వద్ది శంకర్ ఇంటి ఆవరణలో పేకాట అడుతున్నారని అదే గ్రామానికి చెందిన కొంతమంది కట్టంగూరు ఎస్ఐ రంజిత్‌కు సమాచారమందించగా పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న మాదగోని రామన్న, మన్నెబోయిన యాదయ్య, జడిగల వెంకన్న, నాగోజు వెంకటేశ్వర్లు, శ్రీరాం వీరేష్‌లను అరెస్ట్ చేసి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీఐ విశ్వప్రసాద్

పెర్కకొండారంలో విషాద ఛాయలు

● ముగిసిన నవీన్ అంత్యక్రియలు



నవీన్ ఫైల్ ఫొటో

శాలిగౌరారం: ఈనెల 17న వివాహం జరగాల్సిన యామగాని నవీన్(25) అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామమైన శాలిగౌరారం మండలం పెర్కకొండారంలో జరిగాయి. తన వివాహ శుభలేఖలు పంచడానికి మోటర్‌సైకిల్‌పై హైదరాబాద్ వెళ్లి తిరిగివస్తూ గురువారం కట్టంగూరు మండలంలోని ఎర్రసానిగూడెం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. నవీన్ హైదరాబాద్‌లో సీఏ ఫైనలియర్ చదువుతూ అక్కడే అదాయపు పన్ను శాఖ అధికారి వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. వివాహ కార్యక్రమాలతో సందడిగా ఉండాల్సిన ఇంట్లో నవీన్ మృతితో తీరని విషాదం నెలకొంది. నవీన్‌కు ఇద్దరు అన్నలు ఉన్నారు. తల్లి నిర్మల మూడేళ్ల క్రితం క్యాన్సర్‌తో మృతి చెందింది. ఇప్పుడు మరో ఐదు రోజులు వివాహం జరగాల్సిన నవీన్ అకాల మృత్యువాత పడటంతో కుటుంబసభ్యులు, బంధువులు తీరని విషాదంలో మునిగిపోయారు. అప్పుడు భార్యను, ఇప్పుడు చిన్న కుమారుడ్ని కోల్పోయిన సోమయ్యను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. నవీన్‌తో పాటు రోడ్డు ప్రమాదంలో గాయపడిన అతడి స్నేహితుడు జహంగీర్ నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు.

దుకాణంలో చోరీ

పెద్దవూర: మండల కేంద్రంలోని శ్రీనివాస కిరాణం అండ్ జనరల్ మర్చంట్ దుకాణంలో శుక్రవారం రాత్రి దొంగలుపడి రూ.20వేలను చోరీ చేశారు. దుకాణంపైకి తోపుడు బండి సాయంతో ఎక్కారు. సిమెంట్ రేకులను పానాలతో బోల్టులు తొలగించారు. అనంతరం సిమెంట్ రేకుకు శబ్దం రాకుండా రంధ్రం చేసి అందులో నుంచి దుకాణంలోకి చొరపడ్డారు. కౌంటర్‌లో దాచిన రూ.20వేల నగదు అపహరించుకు వెళ్లారు. ఉదయం దుకాణాన్ని తెరిచిన యజమాని చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కె.శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం నల్లగొండ నుంచి క్లూస్ టీం వేలి ముద్రలు సేకరించింది. పెద్దవూర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

ఇసుక ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

కనగల్: మండలంలోని ఎస్ లింగోటం గ్రామ వాగు నుంచి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం ఆ గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన దళారులను హెచ్చరించారు.

'కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి'

చండూరు: సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న చేపట్టిన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరావత్ లక్కీ రాంనాయక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సైదులు, నీరుడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత..


ఆర్థిక సాయం చేస్తున్న యూత్ సభ్యులు

రాజాపేట: సమాజసేవలో యువకులు ముందుంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో సేవా మార్గాన్ని ఎంచుకుని సమాజానికి సేవ చేస్తున్నారు. కొంతమంది కళ్ల ముందు జరిగిన సంఘటనలతో ప్రభావితులై, మరికొందరు సేవ చేయాలనే తపనతో వివిధ పద్ధతులలో సేవలను అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు భువనగిరి-యాదాద్రి జిల్లా రాజాపేట మండలానికి చెందిన యువకులు రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్, నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి, జాల గ్రామానికి చెందిన ఠాకూర్ ప్రమోద్‌సింగ్ వివిధ సేవలు చేస్తున్నారు. రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ 2005లో ఏర్పడింది. రాజాపేట ఉన్నత పాఠశాలలో 1993-94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహానికి చిహ్నంగా ఏర్పాటు చేసుకున్నారు. తలా కొంత సొమ్మును ప్రోగు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, మిత్రులను, ఆసరా, విద్యా, సామాజిక సేవలను నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయంలో కల్యాణం నిర్వహిస్తున్నారు. తమ తోటి మిత్రుల్లో మృతిచెందగా వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారు.

కల నెరవేరేనా?

- డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ..
- నెలల గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపికేలేదు
- దరఖాస్తుదారుల ఎదురు చూపులు


ఇళ్లకోసం దరఖాస్తు చేసుకుంటున్న దృశ్యం(ఫైల్ ఫోటో)

మునుగోడు రూరల్: ఇళ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సంబంధిత అధికారులు డబుల్ ఇళ్ల కోసం నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించించారు. దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా... నేటికి లబ్ధిదారుల ఎంపిక జరగలేదు. దీంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కల నెరవేరేనా అనే సందేహం దరఖాస్తు దారులలో నెలకొంది. మొదటి విడత డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి మండలంలోని ఏడు గ్రామాలను ఎంపిక చేశారు. మునుగోడు, చొల్లేడు, చలిమెడ, వెల్మకన్నె, కొరటికల్, ఇప్పర్తి, చీకటిమామిడి గ్రామాలు. ఆయా గ్రామాలనుంచి 1677 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రామానికి 20 ఇళ్ల చొప్పున నిర్మాణాలు చేపడతామని అధికారులు తెలిపారు. కానీ ఇప్పటికి లబ్ధిదారుల ఎంపికే జరగలేదు. మండల కేంద్రంలోని సర్వే నెం. 45లో భూమిని, ఆయా గ్రామాల్లో స్థలాలను కూడా పరిశీలించి ప్రతిపాదనలు పంపారు. నెలలు గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడంతో డబుల్ బెడ్‌రూం కల నెరవేరుతుందా అనే సందేహం దరఖాస్తు దారులలో నెలకొంది. ఇప్పటికైనా లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానానికి శ్రీకారం చుట్టాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. కాగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులు అధికంగా రావడంతో ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నామని, సేకరించిన అనంతరం జాబితా తయారీ చేసి అర్హులను గుర్తిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

ఇళ్ల నిర్మాణం చేపట్టాలి



డబుల్ బెడ్‌రూం ఇళ్లు వస్తాయని ఆశతో దరఖాస్తు చేసుకున్నాం. నెలల గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపిక జరగలేదు. త్వరగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి.

\- పోలేరాజు, మునుగోడు, దరఖాస్తుదారుడు

త్వరలో లబ్ధిదారుల ఎంపిక చేపడతాం



దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వారి వివరాలను సేకరించి అర్హుల జాబితా తయారు చేస్తాం. అనంతరం జాబితాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదిత స్థలాల్లో లేఅవుట్ చేసి, టెండర్ల అనంతరం ఇళ్ల నిర్మాణాలు చేపడతాం.

\- హెచ్.ప్రమీల, తహసీల్దార్

కాంగ్రెస్‌లో చేరిక


జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

చండూరు: కాంగ్రెస్ శాసనసభ పక్షనేత కుందూరు జానారెడ్డి సమక్షంలో ఆపార్టీ ఎస్సీసెల్ జిల్లా కోఆర్డినేటర్ కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలుపార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జానారెడ్డి నివాసంలో వారు చేరగా, కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం కురుపాటి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పలు పార్టీల నేతలు కాంగ్రెస్ వైపు ఆకర్శితులవున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మండలానికి చెందిన కిరణ్, రాము, అంజి, కోటేష్, ప్రదీప్, నగేష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

బీజేవైఎం పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక


భూతరాజు శంకర్

చండూరు: బీజేవైఎం చండూరు పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు భూతరాజు వెంకన్న ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడిగా భూతరాజు శంకర్, ప్రధాన కార్యదర్శిలుగా సోమ రాజు, సంగెపు శివ, ఉపాధ్యక్షులుగా పగిళ్ళ రాజు, అన్నెపురెడ్డి మహేష్, రాపోలు వేణు, తాడిశెట్టి శ్రవణ్, కార్యదర్శులుగా బొమ్మరబోయిన నాగరాజు, గండూరి మల్లేష్, పగి ళ్ళ చంద్రశేఖర్, భూతరాజు వేణు, కోశాధికారిగా గోల్కొండ వినోద్ లతో పాటు ముగ్గురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూతరాజు శ్రీహరి పాల్గొని మాట్లాడారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న రవికుమార్

చండూరు: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్ష 50వేల చెక్కును శుక్రవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్ బాధిత కుటుంబానికి అందజేశాడు. మండలంలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన కటుకూరి సత్తమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఇట్టి చెక్కును సత్తమ్మ కుమారుడు నర్సింహకు అందజేశాడు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు చెనగాని వెంకన్న, చెరుకు లింగయ్య పాల్గొన్నారు.

'అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి'

చండూరు: మండలం ఏర్పాటుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించి, వెంటనే గట్టుప్పలను మండలంగా ప్రకటించాలని విద్యార్థి సంఘం నాయకుడు రమేష్‌నేత అన్నారు. శుక్రవారం చేపట్టిన 305వ రోజు దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా మండలం కోసం గట్టుప్పల ప్రజలు 305 రోజులుగా దీక్షలు చేపడుతున్నారని, అయినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే గట్టుప్పలను మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మండల సాధన కమిటీ అధ్యక్షుడు ఇడెం కైలాసం అధ్యక్షత వమించగా ఈ కార్యక్రంలో కమిటీ సభ్యులు భీమగాని మల్లేశం, ధర్మానాయక్, మద్ది లింగయ్య, పెదగోని రాములు, శివ, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల నవీకరణతో...

- సమస్యలు పరిష్కారం


గ్రామ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్

చండూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ రికార్డుల నవీకరణతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసిల్దార్ పి.వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నెర్మట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామంలో మొత్తం 75 మంది భూ లబ్ధిదారులు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యుల నుంచి 12 మంది పాస్‌పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో అన్ని గ్రామాల్లో రికార్డుల నవీకరణ కోసం గ్రామ సభలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు సర్పంచ్ నారపాక లింగమ్మశంకరయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మన్నాన్, ఎంఆర్ఐ ఛాంద్ పాషా, వీఆర్వో నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బురుకల భిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు..

చండూరు: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంటు స్కూల్‌లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాల యాజమాన్యం చిన్నారులచే ఉట్టి కొట్టించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొట్టిపాటి చంద్రశేఖర్, ప్రిన్స్‌పాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునుగోడు: మండల కేంద్రంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉట్లుకొట్టారు. ముందుగా నూతనంగా శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పలువురు విద్యార్థులు, చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కడారి కిరణ్ కుమార్, మండల పరిషత్ విస్తరణాధికారి ఆవుల రాములు, కళాశాల నిర్వహకులు గుత్తి లింగస్వామి, కొండే శ్రీశైలం, సాగర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉట్టి కొడుతున్న చిన్నారులు

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

సమాజ సేవలో యువత..


ఆర్థిక సాయం చేస్తున్న యూత్ సభ్యులు

రాజాపేట: సమాజసేవలో యువకులు ముందుంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో సేవా మార్గాన్ని ఎంచుకుని సమాజానికి సేవ చేస్తున్నారు. కొంతమంది కళ్ల ముందు జరిగిన సంఘటనలతో ప్రభావితులై, మరికొందరు సేవ చేయాలనే తపనతో వివిధ పద్ధతులలో సేవలను అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు భువనగిరి-యాదాద్రి జిల్లా రాజాపేట మండలానికి చెందిన యువకులు రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్, నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి, జాల గ్రామానికి చెందిన ఠాకూర్ ప్రమోద్‌సింగ్ వివిధ సేవలు చేస్తున్నారు. రాజాపేటకు చెందిన నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ 2005లో ఏర్పడింది. రాజాపేట ఉన్నత పాఠశాలలో 1993-94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహానికి చిహ్నంగా ఏర్పాటు చేసుకున్నారు. తలా కొంత సొమ్మును ప్రోగు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, మిత్రులను, ఆసరా, విద్యా, సామాజిక సేవలను నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయంలో కల్యాణం నిర్వహిస్తున్నారు. తమ తోటి మిత్రుల్లో మృతిచెందగా వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారు.





ఈ ఫొటోలో కనిపించేది సబ్బు నురగ కాదు. ఇది వ్యర్థ రసాయనాల నుంచి వస్తున్న నురగ. నల్లగొండ సమీపంలోని లెప్రసీ కాలనీలోని నాలాలో నురగ ఇలా కనిపించింది.



బడికి దూరమై...చెత్తకుప్పలకు చేరువై..బాల్యాన్ని కోల్పోతున్న బాలకార్మికుడు రోడ్డుపై ఇలా తన ఈడు పిల్లలు ఎదురుపడగా ఇలా చూస్తున్నాడు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడే అధికారులకు ఈ బాలకార్మికుడు ఎందుకు కనిపించడంలేదో...?

రైతులకు రుణాలివ్వని బ్యాంకర్లు

నాగార్జునసాగర్: రుణం కోసం బ్యాంకుకు వస్తే కెనరా బ్యాంకు మేనేజర్ రైతులకు నేరుగా రుణాలు ఇవ్వకుండా దళారులను ప్రోత్సహిస్తున్నారు. దళారులతో వచ్చిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా రుణాలు అందడం లేదన్నారు.

నీటి సమాచారం

ఉదయం: సావర్కర్ నగర్, శివాజీనగర్, గాంధీనగర్, లైన్‌వాడి, తులసినగర్, గొల్లగూడ, క్రాంతి నగర్, సతీష్ నగర్, కలెక్టర్ ఆఫీస్ ఏరియా, రహమత్ నగర్, ఇంజన్‌బావి, శ్రీరాంనగర్ కాలనీ, ఆయేషాకాలనీ, ఎల్లమ్మ దేవాలయ ప్రాంతం.

సాయంత్రం: పోలీస్ హెడ్‌క్వార్టర్స్, శివాజీనగర్, హైదరాబాద్ రోడ్డు, హౌజింగ్ బోర్డు కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ప్రియదర్శినికాలనీ, డీవీకే రోడ్డు, అసద్ నగర్, లాయీన్‌నగర్, జీవీ గూడెంరోడ్డు, పీటీఆర్ కాలనీ, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 40, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 40, దొండకాయ 10, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 70, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 80, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 15.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - లై
పీవీఎన్ - నేనే రాజు నేనే మంత్రి
(రామగిరి)

దళితుల మహాధర్నాను విజవంతం చేయాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ రూరల్: ఈ నెల 23న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగే దళితుల మహాధర్నాను విజవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఎపమళ్ళ సృజన్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమాశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరి వ్యవహరించటంతో దళితుల, బడుగు, మైనార్టీల పై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బిడ్డలపై దాడులు హత్యలకు పాల్పడుతున్నా తగిన రీతిలో ప్రభుత్వాలు స్పందించకవ పోవడం విచారమన్నారు. అనంతరం మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బోగరి విజయ్‌కుమార్, ఆ సంఘం రాష్ట్ర నాయకులు దర్శ సతీష్, గోలి సైదులు కట్టెల శివ, అద్దంకి విజయ్, బి.నాగరాజు, కె.సాయి పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవసమితి కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ కల్చరల్: గణేష్ ఉత్సవసమితి నల్లగొండ నగర కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం నల్లగొండలో జరిగిన గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండారు ప్రసాద్, ప్రధాన కార్యద ర్శులుగా బొజ్జశేఖర్, కంకణాల నాగిరెడ్డి, కోశాధికారిగా అబిలాషలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి యేటా మాదిరిగా ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకోవాలని అందుకు అందరూ సహకరించుకోవాలని కోరారు.

సమావేశంలో ఆర్ఎస్ఎస్ నాయకులు నన్నూరి రాంరెడ్డి, సందుచాలకు గార్లపాటి వెంకటయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహరెడ్డి, కార్యదర్శి పోతెపాక సాంబయ్య, నాయకులు శ్యాంసుందర్, వీరెల్లి చంద్రశేఖర్, బొడ్డు పల్లి శ్రీను, రావుల శ్రీనివాసరెడ్డి, ముత్యాలరావు, రవికుమార్, దేవేందర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్

ఎమ్ఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

హాలియా: ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు శుక్రవారం మండలంలో ఎమ్ఆర్‌పీఎస్ నాయకులు విద్యా సంస్థలను బంద్ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు గడుసు సైదీష్ మాట్లాడుతూ ఇకనైనా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని డిమాండ్ చేశారు. మండల అద్యక్షుడు గార్లపాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బూడిద విజయ్, బొంగరాల ఏసు, చరణ్‌కుమార్, గార్లపాటి శేఖర్, ఇరిగి గోపి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కంచెలు ఏర్పాటు చేయరూ..

● జనావాసాల మధ్య ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

నిడమనూరు: మండల కేంద్రంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. జనావాసాల మధ్య, రద్దీ ఉన్న ప్రదేశాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు కనీసం రక్షణ కంచెలు ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పలు ట్రాన్స్‌ఫార్మర్లు చుట్టూ కంప చెట్ల పెరిగినా వాటిని తొలగించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదన్న ఆరోపనలొస్తున్నాయి. నిడమనూరు ప్రధాన రహదారిపై కోర్టు పక్కన ఉన్న పలు కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో పాటు బస్సుల కోసం ఎదురుచూసే వారితో నిత్యం ఎంతో రద్దీగా ఉండే ప్రాంతం అయినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కనీసం కంచె కూడా ఏర్పాటు చేయలేదు. ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని గ్రామస్థులు ఎన్నో సార్లు అధికారులకు మొర పెట్టుకున్నప్పటికీ ఫలితం లేదు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోట ఏర్పాటు చేస్తామని అధికారులు హామీలు ఇస్తున్నారే, కానీ పట్టించుకోవడం లేదు. వర్షాకాలం కావడంతో రక్షణ గోడలు లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల గురించి స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, మండల కార్యాలయాల ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోట ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



మండల కేంద్రంలో ఉన్న పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. మెయిన్ రోడ్డుపై మండల కార్యాలయాల ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోట ఏర్పాటు చేసేందుకు అధికారులు చొరవ చూపించాలి. ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదు.

-కృష్ణాచారి, నిడమనూరు.



కోర్టు ముందు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ఇంటర్వ్యూ



ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలి

బీమనమోని యాదయ్య. ఎస్ఐ

ఆంధ్రజ్యోతి: మండలంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి?

ఎస్ఐ: శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. నేరాల అదుపుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: సీసీ కెమెరాల ఏర్పాటు గురించి?

ఎస్ఐ: మండల కేంద్రంలో నిఘా మరింత పెంచేందుకు అవసరమైన చోట 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్ఐ: ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. మూలమలుపుల వద్ద ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెరిగిన కంపచెట్లను తొలగించాం. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇసుక అక్రమ రవాణ గురించి?

ఎస్ఐ: అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

● నిడమనూరు

అమర వీరుల ఆశయ సాధనకు పాటుపడాలి



పులిచర్లలో స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

పెద్దవూర: ప్రజా ఉద్యమాల్లో అమరులైన వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొదిళ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన మద్దిమడుగు లక్ష్మయ్య స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊరె శ్రీనివాస్, ఎస్‌కే బాబు, దున్న సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటయ్య, సుగుణయ్య, రవి, రమావత్ శోభన్‌బాబు, శ్రీకాంత్, యాదగిరి, లోకేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

గుర్రంపోడు : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో పూలమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని నడికూడ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మరుగుదోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఆమె సూచించారు. ఆమె వెంట సర్పంచ్ అయితరాజు శంకరమ్మ జానయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ ఉన్నారు.

మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

గుర్రంపోడ్ : మిషన్ భగీరథ ట్యాంకుల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిదొండపాడు, పలు గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకులను ఆయన పరిశీలించారు. ఈ నెలాఖరులోగా మిషన్ భగీరథ ట్యాంకులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ట్యాంకుల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఈ నాగబాబు, కాంట్రాక్టర్ పోలా చిన్న ఉన్నారు.



వెలిదొండపాడులో మిషన్ భగీరథ ట్యాంకును పరిశీలిస్తున్న ఈఈ పాపారావు

దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న బ్యాంకర్లు

● రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి

నాగార్జునసాగర్: రుణం కోసం బ్యాంకుకు వస్తే కెనరా బ్యాంకు మేనేజర్ రైతులకు నేరుగా రుణాలు ఇవ్వకుండా దళారులను ప్రోత్సహిస్తున్నారు. దళారులతో వచ్చిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీప్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా రుణాల కోసం రైతులు బ్యాంకులకు వస్తే బ్యాంకు మేనేజర్లు ఇబ్బంది పెడుతున్నారన్నారు. మహిళా సంఘాల రుణాల కోసం వచ్చినా అలాగే తిప్పుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 1లక్ష లోనూ మంజూరు కావాలంటే రూ. 4వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బ్యాంకుల్లో మేనేజర్లు రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతు సంఘం తరుపున బ్యాంకుల వద్ద రైతులతో కలిసి నిరహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు అవుతా సైదులు, మునినాయక్, వెంకన్న, వస్త్రాం, శ్రీను ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగిరెడ్డి

గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● జీపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్త్య శంకర్ నాయక్

నాగార్జునసాగర్: టీఆర్ఎస్ పార్టీ 2014ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గిరిజన ప్రజా సమైక్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడ్త్య శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన సాగర్ హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృహం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ గిరిజన ఆదివాసీ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 15శాతం ఉన్న గిరిజనులకి 10శాతం రిజర్వేషన్‌లు ఇస్తానని, అలాగే 500జనాభా ఉన్న గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తానన్న హామీని నేటికి నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి స్కైలాబ్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్, బంజారాసంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు భగవాన్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిక్కల ఇంద్రసేనారెడ్డి, సర్ధార్‌నాయక్, రమేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ నాయక్

మొక్కలను విరివిగా నాటాలి

హాలియా: పర్యావరణ పరిరక్షణకు, వర్షాలు సంమృద్ధిగా కురవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటాలని అనుముల తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. హాలియాలోని బాలాజీ రైస్ ఇండస్ట్రిస్‌లో శుక్రవారం నిర్వహించిన హరిత హారంలో ఆయన మొక్కలు నాటారు. బాలాజీ రైస్ ఇండస్ట్రీస్‌లో సుమారు 400 మొక్కలను నాటించారు. కార్యక్రమంలో మిల్లర్స్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి,కార్యదర్శి పేలపూడి బాలకృష్ణ, గార్లపాటి మట్టపల్లి, కుక్కడపు రమేష్, కొత్త ప్రసాద్, చంద్రశేఖర్, మిల్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిచ్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: ఫిదా

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082	నగర పంచాయతీ వైస్‌చెర్మన్	జాన్‌యాదవ్	9440113830
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755	దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329	దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166	జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహా	9440335121



మదర్‌థెరిస్సా స్ఫూర్తితో..

వలిగొండ: మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు యాదాద్రి- భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన స్నేహయూత్ సభ్యులు. గ్రామంలోని యువకులతో 2004లో ఎండి సలీం స్నేహ యూత్‌ను స్థాపించారు. గ్రామ సమీపంలో డెల్టా ప్యాసెంజర్ ఘోర రైలు ప్రమాదానికి గురైన సమయంలో యూత్ సభ్యులు 18మందిని రక్షించారు. దానిని గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన లయన్స్ క్లబ్ వారు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. చదువును ప్రోత్సహించేందుకు 7, 10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టి కంప చెట్ల తొలగింపు, మురుగు కాల్వలు, రోడ్లను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారెమ్స్, క్రికెట్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారు. స్నేహయూత్ సభ్యులు చదువుకుంటూనే సామాజిక సేవలో పాల్గొంటున్నారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్, హోంగార్డు, ఎస్‌ఏవో, హాస్టర్ వార్డెన్, ఏపీవో వంటి ప్రభుత్వ ఉద్యోగాలను స్నేహ యూత్ సభ్యులు సాధించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు చేసిన సభ్యులు(ఫైల్)

ఇంటర్వ్యూ



అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

తిప్పన విజేందర్‌రెడ్డి, ఏడీఏ

ఆంధ్రజ్యోతి : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటీ?

ఏడీఏ : డివిజన్ పరిధిలో రైతులకు వివిధ పంటలపై గ్రామసభల ద్వారా పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించాం. పంట మార్పిడి చేసుకోవాలని సూచించాం. రైతులు అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అవగాహన కల్గిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : డివిజన్ పరిధిలో ఎన్ని ఎకరాల్లో పత్తిపంటను సాగుచేశారు?

ఏడీఏ : దేవరకొండ వ్యవసాయ డివిజన్ పరిధిలో రైతులు లక్ష 10వేల ఎకరాల వరకు పత్తిపంటను సాగుచేశారు.

ఆంధ్రజ్యోతి : మండల పరిధిలో వ్యవసాయశాఖ కార్యాలయంలో సరిపడు సిబ్బంది ఉన్నారా?

ఏడీఏ : వ్యవసాయశాఖ పరిధిలో ఏడుగురు ఏవోలు, 19 మంది విస్తరణ అధికారులు ఉన్నారు. సిబ్బంది కొరతలేదు.

- దేవరకొండ

డివిజన్‌లో విస్తరిస్తున్న వ్యాధులు

- లోపించిన పారిశుధ్యం
- రోడ్లపైనే మురుగు నీరు
- రోగాల భారిన పడుతున్న ప్రజలు
- పటించుకోని అధికారులు

దేవరకొండ టౌన్ : దేవరకొండ డివిజన్‌లోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలో పారిశుధ్య సమస్య అస్తవ్యస్తంగా తయారయింది. రోడ్లపైనే నీరు నిలుస్తుండడం బురదగుంటలు తయారై దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. తాగునీటి నల్లాల నుంచి నీరు కలుషితమవుతుండడంతో ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నారు. పట్టణంతో పాటు గ్రామాల్లో వ్యాధులు సోకినప్పుడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్వచ్ఛందసంస్థలు శిభిరాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో నివారణ చర్యలు చేపట్టడం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. గ్రామాల్లోని వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోతుండడం తరుచుగా నీటి పైపులు పగిలి నీరు కలుషితం అవుతుండడంతో అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. దేవరకొండ పట్టణంలోని సివిల్ ఆసుపత్రికి రోగుల సంఖ్య మూడు రోజులుగా పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు. పట్టణంలో రోగాల నివారణకు చర్యలు చేపట్టాలని వైద్యులు పలు సూచనలు ఇస్తున్నారు. దేవరకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య సమస్య పరిష్కరించడంతో పాటు పందుల బెడదను నివారించాలి. గ్రామాల్లో కంపచెట్లు పెరిగి దోమల బెడద అధికమైందని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టి, గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని, వ్యాదులు సోకకుండా వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

దేవరకొండ : రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న సీఎం కేసీఆర్ రైతు బాంధవుడిగా నిలిచారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రుణాలను సకాలంలో చెల్లించిన రైతులను ఎమ్మెల్యే అభినంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలను రైతులు సకాలంలో చెల్లించినట్లయితే బ్యాంకు ద్వారా రైతులు కొత్త రుణాలను పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకుసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ్మా, ఎస్‌బీఐ మేనేజర్ ఇంద్రజిత్, ఎన్‌వీటీ పాల్గొన్నారు.



రైతులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఘనంగా అంకాలమ్మ జాతర ఉత్సవాలు

- ఆకట్టుకున్న వేశధారణలు

చందంపేట : చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో వెలసిన అంకాలమ్మ జాతర ఉత్సవాలను శుక్రవారం భక్తులు పెద్దఎత్తున ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల వేశధారణ, ఆనందతాండవం నృత్యం, డీజే పాటలు, యువకులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాలకు మండలంలోని గ్రామాలతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉత్సవాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి అంకాలయ్య తెలిపారు.



జాతరలో పాల్గొన్న ప్రజలు



పీఆర్‌టీయూ నూతన కమిటీ

దేవరకొండ టౌన్ : పీఆర్‌టీయూ దేవరకొండ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, ప్రధానకార్యదర్శి కోమటిరెడ్డి నర్సింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్టు తెలిపారు. అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్, కార్యదర్శిగా శేఖర్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు పగిడిమర్రి సత్యమూర్తి, చందర్, కొండయ్య, భరతయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మూడు క్వింటాళ్ల బెల్లం పట్టివేత

డిండి: అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి వోల్వా క్యాబ్‌లో డిండికి మూడు క్వింటాళ్ల బెల్లాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి కారును స్వాధీనం చేసుకున్నారు. అందులో మూడు క్వింటాళ్ల బెల్లం ఉండడంతో కారు డ్రైవర్ కాట్రావత్ శంకర్, కాట్రావత్ హరి, కార్తిక్, భాస్కర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జూదరులపై కేసు నమోదు

డిండి: మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న 12మందిని అదుపులోకి తీసుకొని వారినుంచి రూ.2200లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పీఎన్‌డీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలో ఓఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుచనున్నట్లు చెప్పారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

చండూరు: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లగంటి రమేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇరిగి రామన్న, ఇరిగి దుర్గాప్రసాద్, యేసు, తరి సురేష్, కురుపాటి పరమేష్, రమేష్, శివ, సుమన్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - ఫిదా

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 6 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు డిండి మండలంలో శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

మొక్కలు ప్రాణికోటికి జీవనాధారం

మాడ్గులపల్లి: మొక్కలు ప్రాణికోటికి జీవనాధారమని, వాటిని నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉప తహసీల్దార్ హేమలత అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్డలదోరిగూడెం గ్రామంలో గ్రీన్‌డేలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉందని, ఉష్ణోగ్రతలను తగ్గించటానికి అటవీ సంపదను పెంచటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హరిత హారం కార్యక్రమం చేపట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లెంల సైదులు, ఎంపీటీసీ కందిమళ్ల రేణుకా నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పింగళ్‌రెడ్డి పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా స్ఫూర్తితో..

వలిగొండ: మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు యాదాద్రి- భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన స్నేహయూత్ సభ్యులు. గ్రామంలోని యువకులతో 2004లో ఎండి సలీం స్నేహ యూత్‌ను స్థాపించారు. గ్రామ సమీపంలో డెల్టా ప్యాసెంజర్ ఘోర రైలు ప్రమాదానికి గురైన సమయంలో యూత్ సభ్యులు 18మందిని రక్షించారు. దానిని గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన లయన్స్ క్లబ్ వారు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. చదువును ప్రోత్సహించేందుకు 7, 10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టి కంప చెట్ల తొలగింపు, మురుగు కాల్వలు, రోడ్లను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారెమ్స్, క్రికెట్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారు. స్నేహయూత్ సభ్యులు చదువుకుంటూనే సామాజిక సేవలో పాల్గొంటున్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్, హోంగార్డు, ఎస్ఏవో, హాస్టర్ వార్డెన్, ఏపీవో వంటి ప్రభుత్వ ఉద్యోగాలను స్నేహ యూత్ సభ్యులు సాధించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు.


చలివేంద్రం ఏర్పాటు చేసిన సభ్యులు(ఫైల్)

సంతోషిమాతకు లక్షపుష్పార్చన


సంతోషిమాత ఆలయంలో లక్షపుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

నల్లగొండ కల్చరల్: శ్రావణ మాసంలో భాగంగా 3వ శుక్రవారం పట్టణంలోని షేర్ బంగ్లాలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన, అభిషేకం, కుంకుమార్చన, ఒడి బియ్యం, ఉద్యాపనలు వంటి పూజలు జరిగాయి. కార్యక్రమంలో అర్చకులు మోహనాచార్యులు, మహేష్, శ్రీకాంతాచార్యులు, కూరెళ్ల విజయకుమార్ పాల్గొన్నారు. పలు దేవాలయాల్లో శ్రావణ మాస పూజలు ఘనంగా జరిగాయి. మహిళా భక్తులు సమీప దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కుంకుమార్చణలతో ఘనంగా పూజించారు. దీంతో ఆలయాలన్ని భక్తులతో సందండి చేశాయి.

ఎల్లమ్మ సన్నిధిలో...

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. సామూహిక కుంకుమ, అభిషేక పూజలను నిర్వహించారు. పుట్ట వద్ద పాలుపోసి నాగ పడిగలకు మొక్కుకున్నారు. కోర్కెలు కోరుతూ ముడుపులు కట్టారు. పలువురు మహిళలు బోనాలతో తరలి వచ్చి ఇష్ట దైవానికి నైవేద్యం సమర్పించారు. శివుడి విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. భక్తుల రద్దీకనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో చైర్మన్ పాలకూరి గణేష్ గౌడ్, అర్చకులు, సిబ్బంది, ధర్మకర్తలు పాల్గొన్నారు.


ఎల్లమ్మ ఆలయంలో కుంకుమ పూజ

రేపు శాంతి మార్చ్


మాట్లాడుతున్న శాంతిసంఘం సభ్యులు

నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలో పాత కలెక్టరేట్ నుంచి శాంతి మార్చ్‌ని ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించే దానిలో మతాలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని జమియత్ ఉలమాయె హింద్, జిల్లా అధ్యక్షుడు మౌలాన సయ్యద్ ఎహ్సానుద్దీన్ ఖాస్మి, ప్రధాన కార్యదర్శి మౌలాన ముహమ్మద్ అక్బర్‌ఖాన్ అన్నారు. శుక్రవారం పట్టణం వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతతత్వ వాదుల కారణంగా దేశ ప్రశాంతతకు భంగం కలుగుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంధ్రాలయ చైర్మన్ రేఖల భద్రాద్రి, వివిధ సంఘాల నాయకులు వైద్యుల సత్యనారాయణ, నల్ల సోమయ్య, పెరిక కరంజిరాజు, తలరీ పరమేష్, సాధిక్, జీవన్, బషిరుద్దిన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ


బుడుమర్లపల్లి పాఠశాలలో దుస్తులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ జానయ్య

కనగల్: మండలంలోని బుడుమర్లపల్లి, పర్వతగిరి ప్రాథమిక పాఠశాల, రేగట్టె ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. బుడుమర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన దుస్తుల పంపిణీలో సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కనగల్ మోడల్ స్కూల్‌లో రూ.25 వందల విరాళంతో కోకో ఆట స్థలంలో ఏర్పాటు చేసే కట్టె స్తంభాలను సర్పంచ్ జానయ్య గౌడ్ అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మమత, విద్యార్థులు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ అంజమ్మ, వైస్ చైర్మన్ కందుల శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పెంచాలి : ఏడీఏ హుస్సేన్‌బాబు


బుడుమర్లపల్లి రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బాబురావ్

కనగల్: రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో ఇంకుడు గుంతలను త్రవ్వి వృధా అవుతున్న వర్షం నీటిని అడ్డుకుని భూగర్భ జలాలను పెంపొందించాలని నల్లగొండ ఏడీఏ హుస్సేన్‌బాబు సూచించారు. శుక్రవారం బుడుమర్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో రైతు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ హుస్సేన్‌బాబు ప్రధానమంత్రి కృషిసంచార్ యోజన పథకం కింద భూగర్భ జలాల పెంపునకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య, ఏడీఏ సుధారా ణి, ఎంఏవోలు కీర్తి, అమరేందర్, సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్, ఏఈవోలు సౌమ్య, వాసుదేవరెడ్డి, ఆర్ఏవో అధ్యక్షుడు భిక్షం పాల్గొన్నారు.

పురుగులను నివారిస్తేనే అధిక దిగుబడులు

నకిరేకల్: పత్తి చేనులో పురుగులను నివారించి అధిక దిగుబడుగు పొందే విధంగా మండలంలోని పాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య పత్తి క్షేత్రంలో శుక్రవారం పీఐ ఇండస్ట్రీస్ వారు ఓపెన్ క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించి రైతులకు అవగాహనకల్పించారు. పత్తి విత్తిన 60 రోజులలో పచ్చదోమ నివారించేందుకు ఓషీన్ వాడినట్లయితే దోమ నివారణ జరిగి అధిక దిగుబడులు రైతులు సాధిస్తారని రైతులకు అవగాహన కల్పించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలని ధర్నా

శాలిగౌరారం: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శాలిగౌరారంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించి ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.ఆంజనేయులు, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశం, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్.రాఖేష్‌కుమార్, కె.మహేశ్వర్, ఎల్.సత్యనారాయణ, బి.రామయ్య, ఎ.శంకర్, ఎండి.తాహెరుల్లా, పురుషోత్తం, శ్రీకాంత్, నాగరాజు, కమర్‌సుల్తానా, సత్యనారాయణరెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్: సీపీఎస్ విధానాన్ని రద్దుపర్చి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయసంఘాల పోరాటసమితి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు దర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సోమయ్య, వెంకన్న, వెంకటేశం, సైదులు, నాగరాజు, శ్రీను, మురళి, రా మ్మోహన్, మహమూద్‌అలీ, ఫిరోజ్, అంజయ్య పాల్గొన్నారు.


కట్టంగూర్‌లో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ఆంధ్రజ్యోతి 5 మిర్యాలగూడ
jyothimiryalguda
@gmail.com
నల్లగొండ ● శనివారం 12 ఆగస్టు 2017
మిర్యాలగూడ | వేములపల్లి | దామరచర్ల | అడవిదేవులపల్లి

'రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పోరాడాలి'

మిర్యాలగూడ టౌన్ : రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా బీసీలంతా పోరాడాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకు మరాఠీలు సాగించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటు ఎదుట నిర్వహించిన మహాప్రదర్శన కార్యక్రమానికి హాజరైన బీసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్రకార్యదర్శి కాకునూరి రామకృష్ణ, మహేష్‌చారి, రమేష్, సిద్దూనాయక్, శ్యాంకుమార్, రత్నకుమార్, సత్యనారాయణ, బ్రహ్మం, నిఖిల్, కోటేష్, సుందర్, సునిల్, అబ్రోస్ పాల్గొన్నారు.

జాతీయ రైతు దినోత్సవం

మిర్యాలగూడ రూరల్: జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అవంతీపురం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బానోతు సైదులు మాట్లాడుతూ రైతులు సంవత్సరంలోపు పంటపొలాలను రెన్యువల్ చేసుకున్నవారికి ప్రభుత్వం తరపున వడ్డీ మాఫీ లభిస్తుందన్నారు. అనంతరం ఆదర్శ రైతులకు మెమోంటోలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందిసత్యనారాయణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా

మిర్యాలగూడ రూరల్: విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతుండటంతో బాధిత గ్రామస్థులు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుగూ మండలంలోని అవంతీపురం గ్రామంలో గత కొంతకాలంగా రాత్రి వేళల్లో విద్యుత్ నిలిచిపోతుండడంతో దోమకాటుకు గురై ఆస్పత్రుల పాలవుతున్నామన్నారు. అధికారులకు పలుమార్లు సమస్యను తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో చెలిమల పద్మయ్య, రమణయ్య, వెంకటయ్య, సైదులు పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టల్‌లో విచారణ

దామరచర్ల: ఇటీవల వసతి గృహాల్లోని సన్నబియ్యాన్ని అక్రమ రవాణా వెలుగు చూసిన నేపథ్యంలో శుక్రవారం తహసీల్దార్ గణేష్ మిర్యాలగూడ, ఎస్ఐ శ్రీకాంత్‌లు విచారణ చేపట్టారు. బియ్యం అక్రమంగా తరలింపులో వసతి గృహ వార్డెన్ బాలకృష్ణపై ఆరోపణలు రావడంతో ఈ నేపథ్యంలో రెండో సారి పూర్తి స్థాయిలో పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విద్యార్థులను సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట ఆర్ఐ సైదులు ఉన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.50, వంకాయ 30, పచ్చిమిర్చి 60, బెండ 32, దొండ 20, దోసకాయ24, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365
హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	నక్షత్రం
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

నిలిచిన మార్కెట్ చైర్మన్ నియామకం

● మార్కెట్ చైర్మన్ ఆశావాహుల్లో నిరాశ
● అధికార పార్టీ వర్గపోరు

మిర్యాలగూడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామకం చేపడుతోందన్న ఆశతో రైతులు, మార్కెట్ చైర్మన్ పదవి ఆశావాహులు ఆనందోత్సవంలో మునిగి తేలారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేస్తే రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని, మార్కెట్ అభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. మిర్యాలగూడలో నెలకొన్న అధికార పార్టీ వర్గపోరుతో పాలకవర్గ నియామకం నిలిచిపోయింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎస్టీ సామాజిక వర్గానికి అవకాశం దక్కడంతో దామరచర్ల, మిర్యాలగూడ మండలాలకు చెందిన పలువురు ఎవరికి వారుగా ప్రయత్నాలు సాగించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తదుపరి రెండు వర్గాలుగా ఉన్నప్పటికీ చైర్మన్ అభ్యర్థిగా నియోజకవర్గ ఇన్‌చార్జి తరుపున కొందరు పైరవీలు సాగిస్తున్న తరుణంలో ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన నాయకులందరు టీఆర్ఎస్‌లో చేరడంతో మూడు గ్రూపులుగా అధికార పార్టీలో వర్గపోరు సాగింది. అనంతరం ఓ వర్గానికి చెందిన కొందరు నాయకులు ఎమ్మెల్యే వైపు వెళ్లిపోయారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో రెండు వర్గాలకు చెందిన నాయకులు పోటాపోటీగా పైరవీలను మంత్రుల స్థాయికి సాగించారు. వర్గ పోరు రాజకీయాలతో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గ నియామకం అక్కడితో నిలిచిపోయింది. రేపుమాపు అంటు కాలం వెళ్లదీస్తున్నారే తప్ప పాలకవర్గ ఏర్పాటుకు ఎవరు కృషి చేయడం లేదనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. కాని వర్గపోరు రాజకీయంతో పాలకవర్గ నియామకం నిలిపివేయడం సరైనది కాదని పలువురు విమర్శిస్తున్నారు. చైర్మన్ నియామకం చేపడితే ఎవరి బలం ఏమిటో తేలిపోతుందనే దృష్టితో సైతం ఆయా వర్గాల నాయకులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైన పాలకవర్గం నియామకం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణ కుమారి

మిర్యాలగూడ అర్బన్ : దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా వేయించాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో కృష్ణకుమారి అన్నారు. యునిసెఫ్, సీడ్ బ్యూస్, పీస్ సంస్థల సౌజన్యంతో పట్టణంలోని చిన్న మసీదు ప్రాంగణంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 17నుంచి ప్రారంభించనున్న ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఐదు వారాల పాటు కొనసాగించి 9నెలల నుంచి 15ఏళ్లలోపు వయసుగల చిన్నారుల పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పీస్ డైరెక్టర్ కె. నిమ్మయ్య, సీహెచ్‌వో శ్రీనివాసస్వామి, హెచ్‌వో శ్రీనివాస్, డీపీఎం భగవాన్‌నాయక్, మహేందర్, వెంకన్న, ప్రవీణ్, ముస్లీం మతపెద్దలు, ఇమామ్‌లు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కృష్ణకుమారి

'పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

మిర్యాలగూడ అర్బన్ : పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పుట్టల సందీప్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అమరారపు తిరుమలేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణ అంశంపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న మొండివైఖరిని నిరసిస్తూ పట్టణంలోని విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా చేపట్టే పోరాట కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నెమ్మాది రజినీకాంత్, అఖిల్, శృతి, నందిని, లావణ్య, కావేరి పాల్గొన్నారు.

వేములపల్లి: ఎస్సీ వర్గీకరణకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌ను చేపట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుట్టల శ్రీను మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు విస్మరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొంగర్ల వినోద్, పుట్టల గురువయ్య, శివసాయి, హరికృష్ణ, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పకడ్బందీగా సమగ్ర భూసర్వే


అన్నపురెడ్డిగూడెంలో రైతుల నుంచి భూవివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ దేశ్యానాయక్

వేములపల్లి: ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు భూసమగ్ర సర్వేను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దేశ్యానాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో సమగ్ర భూసర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి రైతులనుంచి భూవివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల వద్దఉన్న పట్టేదారు పాసుపుస్తకాల వివరాలను, రెవెన్యూ రికార్డులను పరిశీలించి భూవివరాలను ఎలాంటి అవకతవకలు లేకుండా ఒకే విధంగా ఉండేలా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు సైతం తమ భూవివరాలను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేసి రికార్డులను సరిచూసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ రాజు, వీఆర్‌వో మహేందర్‌రెడ్డి ఉన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన సినాప్సి విద్యార్థులు


దీప్తి


శ్రీజ

మిర్యాలగూడ టౌన్: అత్యంత ప్రతిష్టాత్మక నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు పట్టణంలోని సినాప్సి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సురేందర్‌రెడ్డి శుక్రవారం మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌కు కళాశాల నుంచి 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వారిలో ఎంపీసీ విభాగం ఎల్ దీప్తి, టి. ఉపేందర్, వీ. సాయి చందన,ఆర్. రమ్య, జె.వి వంశీ, కె. కీర్తి, ఎ. సాత్విక్, బి. భార్గవ, బి. నిహారిక, వి. శ్రీజ, కె. రితిక, ఎస్. ప్రమోదిని, లక్ష్మీ మోహిత, ఎండి. మెహరాజ్, సిహెచ్. శ్రీనందు, సీహెచ్. మేఘన, డి. ఇందు, బి. జయంత్, పి. గణేష్ సాయి లు ఎంపికవ్వగా, బైపీసీ నుంచి పి. శ్రీజ, ఎస్. జయశ్రీ, టి. అలేఖ్య, ఎస్‌డి. హుస్నా, ఎస్‌కె. రెహనా, ఎస్‌కె. సాదిక్, జి. సాయికిరణ్‌రెడ్డి, సీహెచ్. భవానిలు ఎంపికయ్యారన్నారు.

పర్యావరణ పరిరక్షకుడు నరేందర్



(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట)

పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా కేంద్రానికి చెందిన ముప్పార పు నరేందర్ విశేష కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం ర్యాలీలు నిర్వ హిస్తూ ప్రచారం చేశారు. 1996నుంచి అనేక కార్యక్రమాలు చేప ట్టారు. గ్రీన్‌క్లబ్-గ్రీన్‌ర్యాలీ పేరిట సూర్యాపేటలో 20వేలమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. నాలుగేళ్లుగా గ్రీన్‌క్లబ్ సహకారంతో 15వేలకు పైగా ట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.



జల దినోత్సవం సందర్భంగా ర్యాలీ(ఫైల్)

ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన సదస్సులు...

ప్లాస్టిక్ కవర్లతో నష్టాలపై నిత్యం సదస్సులను ఏర్పాటుచేసి విని యోగిస్తున్నారు. కాగితపు సంచుల తయారీపై విద్యార్థులకు వేసవిలో ఉచిత తరగతులు నిర్వహించారు. దీపావళి పండుగను మట్టి ప్రమిదల వెలుగులో జరుపుకో వాలని బాణాసంచాను కాల్చవద్దని లక్ష కర పత్రాలను ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారు.

మల్లన్న సాగర్ మాదిరే పరిహారం ఇవ్వాలి

● ఎకరాకు రూ.15లక్షలు, ఇంటికో ఉద్యోగం..

● లేకుంటే పనులు అడ్డుకుంటాం : బాధిత రైతులు



రైతులకు నచ్చజెప్తున్న స్పెషల్ కలెక్టర్

మర్రిగూడెం: శివన్నగూడెం(చర్లగూడెం) రిజర్వాయర్ ముంపునకు గురవుతున్న భూ బాధిత నిర్వాసితులకు మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద బాధితులకు ఇస్తున్న నష్ట పరిహారం తమకూ ఇవ్వాలని, లేనిపక్షంలో రిజర్వాయర్ పనులు అడ్డుకుంటామని నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడెం బాధిత రైతులు అన్నారు. శుక్రవారం రిజర్వాయర్‌లో ముంపునకు గుర వుతున్న బాధిత రైతులు, ప్రజలకు రిజర్వాయర్ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతున్న బాధితు లకు పరిహారం అందించడానికి సిద్ధంగా ఉందని, పనులు అడ్డుకోకుండా ప్రాజెక్టుకు సహకరించాలని సూచించా రు. అనంతరం అధికారి చెప్పిందంతా విని బాధిత రైతులు మల్లన్నసాగర్ ఇచ్చేటువంటి నష్టపరిహారం తమకూ చెల్లించా లని, ఆర్‌అండ్‌ఆర్ కింద పునరావాసం నిర్మించి, లేదా బాధితు లకు ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి రూ.10లక్షల చొప్పున అందిం చాలని డిమాండ్ చేశారు. ప్రతి సారీ ప్రాజెక్టు సమస్యలపై చర్చించడానికి వచ్చిన అధికారులు కల్లబొల్లి మాటలు చెబుతూ బాధితులకు నష్ట పరిహారం అందిస్తామని తప్పించు కుంటున్నారని బాధిత రైతులు వడ్డే లింగయ్య, లోడే యాదయ్య, రజిత, లక్ష్మమ్మ, పెరమల్ల చంద్రయ్య, వీరితో పాటు మరికొంత మంది ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్ట పరిహారం ఎక రాకు రూ.15లక్షల చొప్పునచెల్లించాలని, ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూ టీ స్పెషల్ కలెక్టర్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, ప్రస్తుతం 2013భూ సేకరణచట్టం ప్రకారం ఎకరాకు రూ.4.15 లక్షలు, పు నరావాసం కల్పించేందుకు సిద్ధంగా ఉందని బాధితుల ముందు వెల్లడించారు. దీనికి రైతులు ససేమిరా అన్నారు. తమ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పనులు జరగనివ్వ మని చెప్పి గ్రామ సభను బహిస్కరించారు. స్పందించిన స్పెష



అధికారులను నిలదీస్తున్న రైతులు

ల్‌కలెక్టర్ మీరు ఇచ్చిన డిమాండ్‌లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రెండు, మూడురోజుల్లో గ్రామ ప్రజలను కలెక్టర్ ఆఫీస్‌కు పిలి పించి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పనులు అడ్డుకోవద్దని సూచించారు. అనంతరం బాధిత రైతులు డిమాం డ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్పెషల్ కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్, మర్రిగూడె తహసీల్దార్ భీమరాం అంబేద్కర్, సర్పంచ్ దేశిడి శ్రీలత సురేం దర్‌రెడ్డి, ఎంపీటీసీ ముత్తమ్మ, ప్రాజెక్టు డీఈలు సూర్యనారా యణ, విజయ్ కుమార్, నీటి పారుదల ప్రాజెక్టు ఏఈలు భాస్కర్ రావు, వీరితో పాటు బాధిత రైతులు గంట రజిత, రామలింగం, వెంకటయ్య, పెరమల్ల యేసు పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట

అన్ని దానాలలోకీ
ఆధ్యాత్మిక
విద్యాదానం శ్రేష్ఠం.
లౌకిక జ్ఞాదానం,
ప్రాణదానం,
అన్నదానం ..
ఆ తరువాతే



● వేదవ్యాస

సమాచారం

కలెక్టర్‌ను కలిసిన వరల్డ్ బుద్ధిస్ట్ ట్రస్ట్ సభ్యులు



బుద్ధిస్టులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ టౌన్ : వరల్డ్ బుద్ధిస్ట్ కల్చర్ ట్రస్ట్ సభ్యులు శుక్రవారం నల్లగొండ లోని ఫారెస్ట్ ఆఫీస్ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను మర్యాదపూర్వకంగా కలు సుకున్నారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని ఆనుకుని అభి వృద్ధి చేయనున్న కల్చరల్ సెంటర్ గురించి కలెక్టర్‌కు వివరిం చారు. బుద్ధిస్ట్ కేంద్రం ద్వారా వివిధ మతాల మధ్య సత్సంబం ధాలు, బౌద్ధుల మధ్య ఐకమత్యం పెంపొందించటం, కళాకారు లను తయారు చేసి సాంస్కృతిక పరంగా, విద్యా పరంగా అభి వృద్ధి చేయనున్నట్లు తెఇపారు. కేంద్రం ద్వారా మానవుల మధ్య ప్రేమ, ఐక్యత, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేస్తుం దని వివరించారు. కేంద్రం నిర్మాణానికి పూర్తి సహాయ సహకా రాలందించాలని వారు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో వరల్డ్ బుద్ధిస్ట్ కల్చర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దోబూమ్ తుల్కు, సెక్ర టరీ చుంగ్‌డీ, బుద్ధ ల్యాండ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెన్‌ట్సెరింగ్ పున ట్సోంక్, జేసీ సి.నారాయణరెడ్డి, మిర్యాలగూడ ఆర్డీఓ కృష్ణారావు, ఆర్‌అండ్‌బీ ఈఈ దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ సక్సెస్

నల్లగొండ రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంత అయింది. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదులు మాదిగ, నాయకులు కొమిరె స్వామిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎస్సీ వ ర్గీకర ణకు కట్టుబడి ఉన్నమని అంటూనే అఖిల పక్షాన్ని ఢీల్లీకి తీసు కెళ్లటంలో కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపిం చారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు చింతా శివశం కర్, ఇరిగి శ్రీశైలం, పెరుమళ్ల వేణు, సంజయ్ పాల్గొన్నారు.

గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి

నల్లగొండ రూరల్: గురుకుల పాఠశాలలో మౌలిక వస తులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యం లో శుక్రవారం నల్లగొండ బస్టాండ్ నుంచి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఇందూరు సాగర్, రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచి త విద్య పేరుతో కులాల వారిగా గురుకులాలను స్థాపించి విద్యార్థుల మధ్య తార తమ్యాలను సృష్టిస్తున్నారని ఆరోపిం చారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను మినీ గురుకుల పాఠశాల గా మార్చాలని డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం విద్యా ర్థులకు భోజనం అమలు చేయడంలేదని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించే వరకు పీడీఎస్‌యూ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. అనంతరం జేసీకీ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీవీ చారి, నూనే సురేష్, ప్రవీణ్, రమా వత్ బాబులాల్, కె,రాఖేష్, కండెల మహేష్, శంకర్, మధు, రాజు, శివకుమార్, డి.ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

నేడు రజక సొసైటీలకు అవగాహన సదస్సు

గొల్లగూడ: రజక ఫెడరేషన్‌కు అనుబంధమైన 491 రజక సొసైటీల అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా రజక సంఘాల ముఖ్య కార్యకర్తల అవగాహన సదస్సు శనివారం ఉదయం 11 గంటలకు టౌన్ హాల్‌లో నిర్వహించినున్నట్లు రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు చిక్కుళ్ల రాములు, చిలుకరాజు చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి ఆసరా పింఛన్ల పంపిణీ

నల్లగొండ టౌన్ : జూలై మాసానికి సంబంధించిన ఆసరా పెన్షన్లను శనివారం నుంచి ఈ నెల 23 వరకు సం బంధిత పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పింఛన్ దారులకు పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఓ ఆర్.అంజయ్య ఒక ప్రకటనలో తెలి పారు.

వివిధ గ్రామాల్లోని పింఛన్‌దారులు ఆయా గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో పింఛన్ తీసుకోవాలి సూచించారు.

20న ఎస్సీ కమిషన్ జాతీయ చైర్మన్ రాములు సన్మాన సభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ రూరల్: షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కె.రాములుకు ఈ నెల 23న నల్లగొండ పట్టణంలో వీటీ కాలనీలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఉదయం-10గంటలకు ఆతీయ సన్మానసభ నిర్వహించనున్నట్లు ఎస్సీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్య క్షుడు బాకి పాపయ్య పిలునిచ్చారు. శుక్ర వారం పట్టణంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌ ‌స్‌లో ఆత్మీయ సన్మాన సభ వాల్ పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. సభను విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోలి ఎడుకొండల్, జిల్ల డాక య్య, కత్తుల రమేష్, గోలి సైదులు, వంగూరి రమేష్, బోగరి అనిల్, కత్తుల శ్రీకాంత్, బి, అంబే ద్కర్, రేఖల మణికంఠ, ఆదిమళ్ళ సైదులు, చెర్కుపల్లి శాంతికుమార్, బాకి నర్సింహ్మా, పుట్ట బాలకృష్ణ, బరిగెల యాదయ్య పాల్గొన్నారు.

యాదవ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

● యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్


నల్లగొండ టౌన్: ఈ నెల 13న జిల్లా కేంద్రంలో జరిగే యాదవ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ కోరారు. శుక్రవారం యాదవ సంఘం భవనంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిసారిగా నిర్వహిస్తున్న యాదవ వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్‌తో పాటు సంఘం నాయకులు బాబూరావు, శ్రీదేవిలతో పాటు వివిద రాజకీయ పార్టీల నాయకులు హాజ రవుతున్నారన్నారు. ఇప్పటి వరకు యాదవ కుటుంబాలు పెద్ద ఎత్తున తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, 12వ తేదీ సాయంత్రం వరకు కూడా పేర్లను నమోదు చేసుకుని 13న జరిగే వన మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. వన మహోత్సవం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం సభ్యులు

టల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం మాజీ అధ్యక్షుడు అల్లి వేణుయాదవ్, దళిత బహుజన కూలి సమాఖ్య కన్వీనర్ కె.పర్వతాలు, దొంగరి శ్రీని వాస్, సత్యనారాయణ, మామిడి దుర్గాప్రసాద్, తోటకూరి పెద్దిరాజు, అల్లి చంద్రయ్య యాదవ్, వెంకన్న పాల్గొన్నారు.

జీఎస్టీని మోసేదెలా...



శ్రీశైలం సొరంగమార్గం పనులపై మరింత భారం

మరో 14.కి.మీ టన్నెల్ తవ్వకానికి మూడేళ్ల సమయం

నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపైనా ప్రభావం

జీఎస్టీతో పెరుగుతున్న ఇబ్బందులు

కేంద్ర మార్గదర్శకాల్లో పెనులోపాలు

అధికారుల మల్లగుల్లాలు, వ్యాపారుల్లో గందరగోళం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

నూతన వస్తుసేవా పన్నుతో ఇరిగేషన్ ప్రాజెక్టులపై భారీగా భారం పడనుంది. కేంద్రప్రభుత్వం విధించిన జీఎస్టీని మొదట తెలంగాణ ప్రభుత్వం స్వాగతించినా తాజాగా నీటి పారుదల రంగంపై పడుతున్న పన్నుతో అతలాకుతలమవుతోంది. జిల్లా విషయానికి వస్తే శ్రీశైలం సొరంగమార్గం, నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపై భారీగానే భారం పడనుంది. దాదాపు రూ.1000 కోట్లు ఈ ప్రాజెక్టులపై పన్నురూపంలో పడనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే ఆపసోపాలు ఎదుర్కొంటున్న ప్రాజెక్టులు ఏ విధంగా ముందుకు పోతాయనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క రంగంపై రోజురోజుకూ పడుతున్న భారంతో ప్రస్తుతం ప్రభుత్వం సైతం పునరాలోచనలో పడింది. ఒకే దేశం ఒకే పన్ను విధానం వల్ల పరిస్థితులన్నీ తారుమారయ్యాయి. జీఎస్టీపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో అసలు పన్నును ఏ విధంగా రాబట్టాలనే దానిపై వాణిజ్యపన్నుల శాఖ అధికారులు సైతం తీవ్ర కసరత్తులు చేయాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు నుంచే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వాణిజ్యపన్నులశాఖ అధికారులు ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. అయితే ఏ వస్తువు కొనుగోలు చేస్తే ఎంత భారం పడుతుంది, ఎంత బిల్లులు చెల్లించాలని, అందులో పన్నులు ఎంతపోతాయి అనే దానిపై ఏమాత్రం స్పష్టత లేకుండా పోయింది. ఉన్నత వర్గాలు ఉపయోగించే వస్తువులు, మాల్స్‌లో కొనుగోలు చేసే వస్తువులపై మాత్రమే కొంత వరకు జీఎస్టీ ముద్రలు ఉన్నాయి. ఇక మిగతా సరుకులపై ఎక్కడ కూడా వివరాలు ఉండకపోవడంతో అసలు ఎప్పటి నుంచి జీఎస్టీ అమల్లోకి వస్తుందనేది కూడా తెలియకుండా పోతోంది.



ఎస్‌ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం...

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ప్రాజెక్టుల పరిస్థితులపై అంచనా వేస్తోంది. కేంద్రప్రభుత్వం జీఎస్టీని అమల్లోకి తీసుకురావడంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఆటంకాలు ఎదురవుతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తోంది. మూడు నియోజకవర్గాల్లో మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు వందలాది గ్రామాలకు మంచినీరందించేందుకు ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గంపై కూడా ప్రభావం పడనుంది. ఇప్పటికే ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు ఆలస్యమవుతూ వస్తున్నాయి. 2005లో ప్రారంభమైన ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. అసలు ఎప్పటికీ ఈ ప్రాజెక్టు పూర్తవుతుందోనన్న సందేహం కలుగుతోంది. ఈ నెల 24కు పుష్కర కాలం పూర్తయిందని చెప్పవచ్చు. 12 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో మూడేళ్లు పట్టే అవకాశాలు ఉన్నాయి. 2005లో ప్రారంభమైన టన్నెల్ పనులు 2010 నాటికే పూర్తికావాల్సి ఉంది. రూ.2100 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 27 శాతం లెస్‌తో సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. అయితే ప్రతియేటా అంచనాలు పెరుగుతుండటంతో సొరంగమార్గంపై నీలినీడలు అలుముకున్నాయి. సొరంగమార్గం మొత్తం 44 కిలోమీటర్లు తీయాల్సి ఉండగా ఇప్పటి వరకూ 30 కిలోమీటర్లు మాత్రమే పూర్తయింది. మరో 14 కిలోమీటర్లు తవ్వాలంటే మూడేళ్ల సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా డిసెంబర్ నాటికే మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆ ప్రాజెక్టుపై కూడా జీఎస్టీ భారం కూడా పడనుంది. అదేవిధంగా గృహ నిర్మాణం, విద్యుత్, రహదారుల నిర్మాణం వంటి ప్రాజెక్టులపై కూడా ప్రభావం చూపిస్తుంటడంతో ఈ నిర్మాణాలన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. దాదాపు 12 శాతం జీఎస్టీ విధిస్తే అంచనాలన్నీ తారుమారు కానున్నాయి. మళ్లీ బడ్జెట్‌లో అంచనాలు మార్చి నిధుల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మిషన్‌భగీరథ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆలోచనలో ఉన్న ప్రభుత్వం జీఎస్టీతో కంగుతిన్న పరిస్థితి ఉంది. ఎస్‌ఎల్‌బీసీని ఎన్నికల నాటికి పూర్తిచేసి సాగు-తాగునీరు ఇవ్వకపోతే ఇబ్బందులు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఆపసోపాలు ఎదుర్కొంటోంది. తాజాగా కేంద్రం నిర్ణయంతో సమస్యలు మరింత పెరుగుతాయని సమాచారం. మొదట 18 శాతం ప్రాజెక్టులపై జీఎస్టీ విధించడంతో తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంపై కేంద్రాన్ని సంప్రదించడంతో 12శాతానికి తగ్గింది. అయినా భారం మాత్రం అధికంగా ఉన్నందున ప్రభుత్వంలో ఆందోళన కనిపిస్తోంది. ఇక నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకంపై కూడా భారం పడుతుండటంతో ఇబ్బందికర పరిణామాలు తలెత్తనున్నాయి. సుమారు రూ.6500 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే.



పన్నులు సకాలంలో వచ్చేనా...

కేంద్రప్రభుత్వం జీఎస్టీ అమలులో తప్పటడుగు వేసిందన్న వాదన వినిపిస్తోంది. ఏ ఒక్క వర్గానికి కూడా సమాచారం ఇవ్వకపోవడం, అధికారులకు కూడా తెలియజేయకపోవడంతో ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. ఒకే దేశం ఒకే పన్ను విధానం అమలు చేయడమంటే మొదట క్షేత్రస్థాయిలో అమలుకు సాధ్యసాధ్యాలపై పరిశీలన చేయాల్సి ఉంటుంది. జీఎస్టీలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు యథావిధిగా వ్యాపారాలు చేసుకుంటూ వెళ్తున్నా వారు కొనుగోలు చేస్తున్న ఉత్పత్తులను, విక్రయాలను ఏ విధంగా అంచనా వేసుకోవాలో తెలియడం లేదు. సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ విధానం తర్వాత ఏ విధమైన భారం ఉంటుందనే కూడా తెలియని పరిస్థితి ఉంది. తాము విక్రయించిన వస్తువులకు సంబంధించి పన్నులను కట్టడంలో వ్యాపారులకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే కేంద్రప్రభుత్వం మార్గదర్శకాల్లో ఉన్న లొసుగుల వల్ల ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. ఎంతవరకు పన్నులు వసూళ్లు అవుతాయనేది ఇంకా స్పష్టత రావాలంటే మరికొంత గడువు పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 20వ తేదీ తర్వాత కొంత మేరకు స్పష్టత వస్తుందని భావిస్తున్నా ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో జీఎస్టీ విషయంపై సంప్రదింపులు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైనా అంచనాలు మారుతాయా అనే దాని గురించి మరోసారి ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉంది. జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చినా ఇంతవరకు కేంద్రప్రభుత్వానికి పన్నుల రూపంలో నయా పైసా రాలేదు. దీంతో కేంద్రప్రభుత్వం సైతం మరొకసారి మార్గదర్శకాలను మార్చే అవకాశాలుంటాయా అనే ఆలోచన సైతం రేకెత్తుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యాట్ ఉన్నప్పుడు రూ.375 కోట్లు వార్షిక ఆదాయం వచ్చేది. జీఎస్టీ వల్ల 40శాతం ఆదాయం కోల్పోతే సర్కారుకు సంవత్సరానికి రూ.225 కోట్లు వచ్చే అవకాశాలు ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని కాస్త అటు ఇటుగా జీఎస్టీ విధానంలో మార్పులు చేస్తే కేంద్రానికి పన్నుల రాబడి పెరగడమే కాకుండా ప్రాజెక్టులపై కూడా భారం తగ్గిపోనుంది.

విద్యావిధానంలో దేశంలోనే నెంబర్ వన్

విద్యా సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్


నల్లగొండ టౌన్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనతికాలంలోనే విద్యా విధానంలో మార్పులు చేసి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని తెలంగాణ విద్య సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ జి.నాగేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన అతితక్కువ కాలంలోనే విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. విద్య అభివృద్ధికి సీఎం కేసీఆర్, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.1600 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలల ఏర్పాటే కాకుండా నాణ్యమైన విద్యను అందించి విద్యావిధానాన్ని పెంపొందించినట్లు తెలిపారు. గత పాలకులు విద్యను



సమావేశంలో మాట్లాడుతున్న నాగేందర్‌గౌడ్

వ్యాపారదృక్పథంగా మార్చాయని, తెలంగాణ ప్రభుత్వం మాత్రం విద్య ప్రాథమిక హక్కు అన్న విధానంతో ముందుకు సాగుతోందన్నారు. కుల మత తరతమ భేదం లేకుండా విద్యాభివృద్ధికి పాటు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.100 కోట్లతో పాఠశాల నిర్మాణాల పనులు జరుగుతున్నాయని, ఇంకా కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయని, వాటన్నింటికీ కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి రాజకీయాలకతీతంగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. మరింత ఇదే ఇదే విధంగా ముందుకు వెళ్లాలని ఆకాక్షించారు. నిధులు, నియామకాల కొరత ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. అంతకు ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులతో చైర్మన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్య, సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనశాఖ ఎండి విజయ్‌కుమార్, సీఈ మల్లేష్, ఎస్‌ఈ నందకుమార్, ఈఈ శైలేందర్ రాజు, డీఈ శైలజ, డ్రాఫ్ట్స్‌మెన్ అక్రంబాబా, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు)
(115.9428 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్‌ఎల్‌బీసీ : 375 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 468 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 468 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 633 అడుగులు
ఇన్‌ఫ్లో : 500 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.10 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు




పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం 20.2 అడుగులు



పై కప్పు పెచ్చులూడిన నల్లగొండ జిల్లాకేంద్ర గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు.. పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞాన సముపార్జన సాధ్యం.. ప్రజలను చైతన్యపరిచి సాంఘిక దురాచారాలను దూరం చేయడంలోను.. నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా.. బ్రిటీష్ పాలకులను తరిమికొట్టడంలో గ్రంథాలయ ఉద్యమాలు ముఖ్యభూమిక పోషించాయి. ఊరూరా గ్రంథాయాలను అభివృద్ధి చేయడానికి నాటి తరం నాయకులు ఎంతో కృషి చేశారు.



భువనగిరి జిల్లా గ్రంథాలయంలో పుస్తకాలు

విజ్ఞాన భాండాగారానికి..
సమస్యల చెదలు

- శిథిల భవనాలు.. అరకొర వసతులు
- ఉమ్మడి జిల్లాలో 62 గ్రంథాలయాలు
- 34 లక్షల పుస్తకాలు.. 10వేల మంది పాఠకులు
- 93 పోస్టులకు 17 ఖాళీ
- నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

(యాదాద్రి-ఆంధ్రజ్యోతి, చిలుకూరు, మిర్యాలగూడటౌన్, నల్లగొండ కల్చరల్)

దశాబ్దాలకాలంగా ఉద్యోగ నియామకాలు లేవు... ఉద్యమాలతో సాధించుకున్న రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగమిస్తామని అధికారం చేపట్టిన ప్రభుత్వం నామమాత్రంగా ఉద్యోగ నియామకాలకు ప్రకటనలు జారీ చేస్తోంది. అసలే ప్రభుత్వ ఉద్యోగం... విపరీతమైన పోటీ... ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న సంకల్పం. పేదరికం వెక్కిరిస్తున్నా లక్ష్యాన్ని సాధించేందుకు పేద అభ్యర్థులంతా గ్రంథాలయాలను ఆశ్రయిస్తున్నారు. తీరా చదువుదామంటే పోటీ పరీక్షల పుస్తకాల కొరత.. దీంతో పాలుపోని స్థితిలో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఎంతోకాలంగా నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగుల్లో కొందరు ఇప్పటికే వివాహం చేసుకున్నారు. ఈనేపథ్యంలో ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధంకావడం క్లిష్టతరంగా మారింది. ఓవైపు కుటుంబ భారం, పిల్లల సంరక్షణ తదితర వ్యక్తిగత సమస్యలకు తోడు పుస్తకాల కొరత కొందరు మహిళా అభ్యర్థులను మరింత వేధిస్తోంది. ఉదయంనుంచి సాయంత్రంవరకు గ్రంథాలయంలోనే ఉంటూ అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను గంటల తరబడి చదువుతూ తమ నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు అభ్యర్థులు. ఇటీవల వెలువడిన ప్రిలిమ్స్ ఫలితాల్లో గ్రంథాలయంలో శిక్షణ పొందిన సుమారు నలభై మంది వరకు అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపికయ్యారు. గతంలో గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థుల్లో పదిహేను మంది ఎస్ఐ ఉద్యోగాలకు ఎంపికవ్వగా మరో పదిహేను మంది ఇప్పటికే గ్రూప్2 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు సిద్ధపడుతున్న టీచింగ్, నాన్‌టీచింగ్ అభ్యర్థులకు అవసరమైన మెథడాలజీ, కంటెంట్, సబ్జెక్టు, అకాడమి తదితర పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో లేవు.

ఉమ్మడి జిల్లాలో 17ఖాళీలు

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని 62 గ్రంథాలయాల్లో ప్రస్తుతం 93పోస్టులు మంజూరీ ఉండగా.. 17పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మూడు జిల్లాల పరిధిలో కేవలం వివిధస్థాయిల గ్రంథపాలకులు, సహాయకులు కలిపి 76మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, 27మంది పార్ట్‌టైమ్ ఉద్యోగులుగా, 15మంది అవుట్‌సోర్సింగ్‌పై పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 15 గ్రంథాలయాలుండగా.. వాటిలో జిల్లా కేంద్రంలోని భువనగిరి గ్రేడ్-1 లైబ్రేరియన్‌తో ఎనిమిది గ్రంథాలయాలకు లైబ్రేరియన్లు లేరు. పనిచేస్తున్న ఏడుగురిలో ఆలేరు, కొలనుపాకలో అవుట్‌సోర్సింగ్‌పై పనిచేస్తున్నారు.

విభజనతోనే సరి..

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు, మండలాలు పునర్విభజన చేయడంతో గ్రంథాలయ సంస్థ కూడా విభజన చేపట్టింది. ఉమ్మడి నల్లగొండజిల్లా గ్రంథాలయ సంస్థలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న విభజించారు. జిల్లాలో ప్రస్తుతంగల గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రంథాలయాలతో పాటు మండల కేంద్రాల్లో, మేజర్ పంచాయతీల్లోగల గ్రేడ్-3 శాఖా గ్రంథాలయాలు ఏ జిల్లా పరిధిలోనివి ఆజిల్లాకే కేటాయింపులు జరిపారు. కానీ పాలనా వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థకు కార్యదర్శి, అవసరమైన సిబ్బందిని మాత్రం ఇప్పటివరకు కేటాయించలేదు. కొత్తగా ఏర్పాటైన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయసంస్థను జిల్లాకేంద్రంలోగల గ్రేడ్-1 గ్రంథాలయ భవనంలో, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థను అక్కడి గ్రేడ్-1 గ్రంథాలయ భవనంలో ప్రారంభించారు. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా బానోతు బాలమ్మ యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇన్‌చార్జీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసినందున జిల్లాలోని గ్రంథాలయ పాలనా వ్యవహారాల పర్యవేక్షణకు ఏడు పోస్టులు మంజూరు చేయాల్సిఉంది. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాలి. అయితే ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ విభజనతో కార్యాలయం తప్ప.. సిబ్బందిని కేటాయించలేదని గ్రంథాలయసంస్థల వర్గాల ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు కొత్తగా చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. అయితే గ్రంథాలయాల సంస్థలకు చైర్మన్ల నియామకంతో గ్రంథాలయ నిర్వహణ మెరుగుపడుతుందని ఆశిస్తున్నప్పటికీ.. రాష్ట్రవ్యాప్తంగా నియమించిన చైర్మన్ల నియామకాలకు ఆర్థికశాఖనుంచి ఇంకా ఆమోదం లభించకపోవడంతో వారు ఇంకా బాధ్యతలు స్వీకరించలేకపోతున్నారు.

గ్రంథాలయాల పునర్ వైభవానికి కృషి



సీమాంధ్ర పాలకుల హయాంలో గ్రంథాలయాలు ఎంతో నిర్లక్ష్యానికి గురయ్యాయి. అనేకచోట్ల గ్రంథాలయాలు శిథిలావస్థకు చేరుకోవటమే కాకుండా నిధులులేక మూతపడే దశకు చేరాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఎంతో చొరవ తీసుకుని గ్రంథాలయాల పునర్ వైభవానికి కృషి చేయటం జరుగుతుంది. అందులో భాగంగా ఇప్పటికే గ్రంథాలయాలకు సరిపడా గ్రాంటును సైతం విడుదల చేసింది. త్వరలోనే జిల్లాలోని గ్రంథాలయాలన్నింటికీ మరమ్మతులు చేయిం చటమేగాక పక్కా భవనాల నిర్మాణానికి కూడా కృషి చేస్తాం. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతన నిర్మాణాలకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు కలెక్టర్ ఇటీవల హామీ ఇచ్చారు.

- రేఖల భద్రాద్రి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, నల్లగొండ

ఆదర్శ గ్రంథాలయం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఆచార్య పోరెళ్ల విఠాలచార్య ఆదర్శ గ్రంథాలయాన్ని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. గ్రామంలోని 3 గదుల భవనంలో సుమారు 20వేల పుస్తకాలతో సొంత ఖర్చులు, దాతలు, స్నేహితుల విరాళాలతో గ్రంథాలయాన్ని నడిపిస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటున్నారు.

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్నది సూక్తి. అటువంటి సూక్తులెన్నో పుస్తకాల ప్రస్థానాన్ని వివరిస్తున్నాయి.

ఈ గ్రంథాలయానికి.. 75 వసంతాలు



75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిలుకూరు బాపూజీ గ్రంథాలయం

శిథిల భవనాలు.. సదుపాయాల లేమి..

జిల్లాలోని 62 గ్రంథాయాల్లో నాలుగు మాత్రమే అద్దె భవనాలు.. మిగతా 58సొంత భవనాలు, అద్దెలేకుండా దాతలు సమకూర్చిన భవనాలే ఉన్నాయి. అయితే జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాలోని శాఖ గ్రంథాయాల భవనాలు దాదాపు మూడు, నాలుగు దశాబ్దాలక్రితం నిర్మించిన భవనాలు కావడంతో అవన్నీ ప్రస్తుతం శిథిలస్థితికి చేరుకున్నాయి. ముఖ్యంగా సరైన నిర్వహణ మరమ్మతులులేక భువనగిరి జిల్లాకేంద్రంలోని గ్రంథాలయంతోపాటు అనేక గ్రంథాయాలు అధ్వానంగా మారాయి. కొన్ని గ్రంథాలయాల్లో పైకప్పు కురుస్తుండటంతో పుస్తకాలు కూడా తడిచి పాడవుతున్నట్లు పాఠకులు చెబుతున్నారు. చాలా గ్రంథాలయాల్లో కూర్చోకవడానికి కుర్చీలు, బల్లలతోపాటు పుస్తకాలు భద్రపరచడానికి సరైన ర్యాక్‌లు లేవని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతియేటా స్థానిక సంస్థలనుంచి లైబ్రరి సెస్ వసూలు చేస్తున్నప్పటికీ.. వాటిని జిల్లా గ్రంథాలయాల సంస్థలకు సక్రమంగా కేటాయించకపోవడంతో గ్రంథాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అంటున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకొని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి అవసరమైన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ గ్రంథాయాల్లో అందుబాటులో ఉంటున్నాయి.

బానోతు బాలమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ

ప్రభుత్వానికి నివేదించాం



ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలకు సిద్ధపడేందుకు నిత్యం పదుల సంఖ్యలో అభ్యర్థులు గ్రంథాలయానికి చేరుకుంటున్నారు. వీరికి అవసరమైన కొన్ని పుస్తకాలు మాత్రమే గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా మెథడాలజీ, కంటెంట్ పుస్తకాలతోపాటు నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులోలేవు.

-చంద్రకళ, గ్రంథాలయాధికారి, మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లాలో 62 గ్రంథాయాలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి మూడు జిల్లాలో 62 గ్రంథాలయాలున్నాయి. వీటిలో దాదాపు 34లక్షల గ్రంథాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. ఈ గ్రంథాలయాలకు దాదాపు 10వేలమంది పాఠక సభ్యులుగా ఉండగా.. నిత్యం లక్షమందికిపైగా పాఠకులు ఈ గ్రంథాలయాలను సందర్శిస్తుంటారు. మూడు జిల్లాల పరిధిలో గ్రేడ్-1స్థాయి గ్రంథాలయాలు మూడు, గ్రేడ్-2 గ్రంథాయాలు మూడు, గ్రేడ్-3 శాఖా గ్రంథాయాలు 56 పనిచేస్తున్నాయి. పాత జిల్లాలో దాదాపు ప్రతి మండల కేంద్రంలో ఒక శాఖా గ్రంథాలయం ఉండగా మరో మూడు అదనంగా ఉన్నాయి. అయితే జిల్లాల పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన మండలకేంద్రాల్లో మాత్రం కొత్తగా గ్రంథాలయాలు ప్రతిపాదించలేదు. ఉమ్మడి జిల్లాలో గ్రేడ్-1 గ్రంథాయాలు ప్రస్తుతం జిల్లాకేంద్రాలు నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి కేంద్రంగా నిర్వహణలో ఉండగా, గ్రేడ్-2 గ్రంథాయాలు మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ పట్టణాల్లో కొనసాగుతున్నాయి. జిల్లాలోని 62 గ్రంథాయాలకు 58 సొంత భవనాలుండగా నాలుగు మాత్రమే ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం గ్రంథాయాలల్లో దాదాపు 34లక్షల అమూల్యమైన గ్రంథాలు వివిధ అంశాలకు సంబంధించిన భాండాగారం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రంథాలయాల నిర్వహణకు 2015-16 సంవత్సరంలో రూ.9కోట్ల బడ్జెట్ గ్రాంట్, సెస్ రూపంలో విడుదల చేయగా, ఈ మొత్తం వ్యయం చేశారు. అదేవిధంగా 2016-17 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలానికి ప్రభుత్వ గ్రాంటు, గ్రంథాలయ సెస్ రూ.76లక్షల 99వేల 145ను ప్రభుత్వం విడుదల చేసింది.



భువనగిరి గ్రంథాలయంలో పాఠకులు

పాఠశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

● కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ టౌన్: ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు చేసిన అదనపు గదులు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. శుక్రవారం జిల్లా విద్యా శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, క్షేత్ర స్థాయి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు మంజూరు చేసిన అదనపు గదులు రెండు నెలల్లోనూ, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సదుపాయాలను నెల లోగా పూర్తి చేసే విదంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పనులు జరుగుతున్నప్పుడు ఎంఈఓలు, క్షేత్ర స్థాయి ఇంజనీర్లు పరీక్షించాలని, క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకూడదన్నారు. క్వాలిటీలో నాసిరకం అని తెలితే బిల్లుల నిలుపుదల చేయటంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. వివిధ పాఠశాలలకు మంజూరు చేసిన నిధులు ఖర్చు చేయకక పోయినట్లైతే వాటిని తిరిగి డీఈకి పంపించాలని, అదే విధంగా మంజూరు చేసిన పనులు గ్రౌండ్ చేయక పోయినా పనుల అవసరం లేక పోయినా వాటిని రద్దు చేస్తూ డబ్బులు వెనక్కి పంపించాలని అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మూడు సమావేశాలకు రాక పోయినట్లైతే వారిని తొలగించాలని సూచించారు., పాఠశాలల్లో దేశ భవిష్యత్ నిర్మితమవుతుందని, అందుకనుగుణంగా పాఠశాలలు పని చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, నీటి ట్యాంకులు కూల్చి వేయాలని, అందుకు అంచనాలను రూపొందించి పంపించాలన్నారు. ప్రతి 15 రోజులకొక సారి ఎంఈఓలు క్షేత్ర స్థాయి ఇంజనీర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. అనంతరం డీఈఓ కార్యాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమం కింద కలెక్టర్ మొక్కలు నాటారు. సమావేశంలో డీఈఓ చంద్రమోహన్, సర్వశిక్షా అభియాన్ ఈఈ భాస్కర్, డీపీఆర్ఓ నాగార్జున, ఎంఈఓలు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రమైన భారత్ కోసం పరితపించిన మహాత్మాగాంధీ కలలను నిజం చేసే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్‌ను అమల్లోకి తెచ్చారు. ఇందుకు తనవంతుగా సీఎం కేసీఆర్ స్వచ్ఛ తెలంగాణపేరుతో జత కలిశారు. పరిసరాల పరిశుభ్రతకు తీవ్ర అటంకంగా మారిన ఆరుబయట మల, మూత్ర విసర్జనను పూర్తిస్థాయిలో అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సంకల్పించాయి. ఇందులో భాగంగా సచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పేరిట వ్యక్తిగత మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వ్యయంతో ఉచితంగా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలని నిర్ణయించారు. అలాగే మొదటి దశలో మునిసిపాలిటీలను 70వ స్వాతంత్ర దినోత్సవం నాటికి బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణా(ఓడీఎఫ్)లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలోని ఏకైక మునిసిపాలిటీగా ఉన్న జిల్లా కేంద్రం భువనగిరి రికార్డుల ప్రకారం లక్ష్యాన్ని ఏడాదిముందుగానే సాధించినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఇంకా ఆరుబయట సమస్య వెంటాడుతూనే ఉంది.

(రామగిరి/సూర్యాపేట/కోదాడ/హుజూర్‌నగర్/భువనగిరిటౌన్/మిర్యాలగూడటౌన్)

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఇంకా ఆరుబయటే..



- బహిర్భూమికి ఇంకా బహిరంగ ప్రదేశాల్లోకే..!
- పొంతన లేని అధికారుల మాటలు
- రికార్డులకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదు
- కాగితాలకే పరిమితమైన షీ-టాయిలెట్స్
- అధ్వాన్నంగా పబ్లిక్ మరుగుదొడ్లు
- ఇప్పటికీ మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు
- 15 తరువాత మరోవిడత మరుగుదొడ్ల నిర్మాణం

లక్ష్యానికి చేరువలో..

103.3చ.అ. వైశాల్యం కలిగిన నల్లగొండ మునిసిపాలిటీలో 40వార్డులుగా విభజింపబడ్డాయి. ఇందులో లక్షా 65వేలకు పైగా జనాభా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ జనాభాకు గాను 33వేల పైచిలుకు గృహ నిర్మాణాలున్నాయి. వీటిలోనే 7వార్డులు విలీన ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ ఏడు వార్డుల్లో సుమారు ఎనిమిది వేలకు పైగా గృహ నిర్మాణాలున్నట్లు ఇటీవల నిర్వహించిన ఓ సర్వే పేర్కొంటుంది. అయితే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంతంతోపాటు విలీన గ్రామాలతో కలుపుకుని 6 వేలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు మునిసిపల్ కార్యాలయానికి అందాయి. వీటన్నింటినీ మునిసిపల్ అధికారులు విచారణ చేపట్టి 4,581 మంది దరఖాస్తుదారులు అర్హులుగా పేర్కొన్నారు. వీరిలో 4,081మంది వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేసుకోగా, 250 మంది ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. మిగిలిన 250 మందివి జియో ట్యాగింగ్ కావాల్సి ఉందని, మొత్తంగా 95 శాతానికి పైగా పూర్తి చేశామని మునిసిపల్ అధికారులు పేర్కొంటున్నారు.

పొంతన లేని అధికారుల మాటలు

నల్లగొండ మునిసిపాలిటీలో 4,581 దరఖాస్తులకు 4,081 వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయించామని, మిగిలిన 500 మరుగుదొడ్లలో 250జియో ట్యాగింగ్ కావాల్సి ఉందని ఇక 250 మాత్రమే ప్రారంభ దశలో ఉన్నాయని, ఇవి కూడా పూర్తయితే పట్టణంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నట్లు అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. వాస్తవ పరిస్థితిని చూస్తే ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఉదాహరణకు పట్టణంలోని లెప్రసీ కాలనీ, రిక్షా పుల్లర్స్ కాలనీల్లో సు మారు 100ఇళ్లకు పైగా ఉంటాయి. వీరిలో మహా అంటే 10 మందికి మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. దీంతోపాటు అర్బన్ కాలనీలో కూడా ఇదే పరిస్థితి. ఈ కాలనీల పరిస్థితి రికార్డులెక్కనే లేదు. అంటే దీన్నిబట్టి చూస్తే అధికారుల మాటలకు ఏ మాత్రం పొంతన లేనివిధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఓడీఎఫ్ డిక్లరేషన్‌కోసం తహతహ..

ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ(ఓడీఎఫ్) - బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధ పట్టణాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలను ఈ నెల 15వ తేదీన మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించనున్న నేపథ్యంలో నల్లగొండ మునిసిపాలిటీ కూడా ఓడీఎఫ్ డిక్లరేషన్ అయ్యేందుకు మునిసిపల్ అధికారులు శతవిధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. 2015లో మొదలైన ఓడీఎఫ్ పథకం గత ఏడాదిన్నర వరకు స్తబ్దతగానే ఉండేది. మునిసిపాలిటీలన్నిటినీ ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు వస్తాయని, లేకుంటే వచ్చిన నిధులు కూడా వెనక్కు మళ్లే అవకాశాలు ఉన్నాయని ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్ స్పష్టంగా చెప్పటంతో అప్పటినుంచి సంబంధిత అధికారులు ఉరుకులు పరుగులు పెట్టటం ప్రారంభించారు. గత నెల రోజుల వరకు స్తబ్దతగా ఉన్న అధికారులు ఈనెల రోజుల్లోనే దరఖాస్తుదారులందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా టీములుగా ఏర్పడి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.



జేసీ హయాంలో ఉరుకులు, పరుగులు

ఆరు నెలల క్రితం మునిసిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి నెల రోజుల్లోనే మరుగుదొడ్లు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు వ్యక్తిగత మరుగు దొడ్లు ప్రారంభించుకునేందుకు మొట్టమొదలే నగదు అందజేస్తామని, ఇప్పుడు కూడా నిర్మించుకోకుంటే నల్లాలు, రేషన్ సైతం తొలగించబడునని హెచ్చరికలు జారీచేశారు. అయినప్పటికీ కొంత మంది నిర్మించుకోలేని పరిస్థితిలో ఉండడంతో కాంట్రాక్టర్లతో నిర్మింపజేశారు. నెల రోజుల్లో 50శాతానికి పైగా పూర్తయ్యాయి. ఆ తర్వాత జేసీ అదనపు బాధ్యతలు విరమించుకోవడంతో మళ్లీ ఆ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నట్లుగా ఉంది. తిరిగి నెల రోజుల క్రితం ప్రారంభమైన కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు కీలకపాత్ర పోషించిన కారణంగానే 90శాతానికి పైగా లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలుస్తుంది.





బహిరంగ ప్రదేశాల్లోనే..

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మితమైనప్పటికీ బహిర్భూమి కోసం ఇంకా కొంతమంది బహిరంగ ప్రదేశాల్లోకి వెళ్తు న్నారు. ఇందుకు కారణాలు అనేకం ఉన్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్లు 80శాతానికి పైగా పూర్తయినప్పటికీ బిల్లులు రాకపోవడంతో సదరు వ్యక్తులు మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్ కు లింకేజీ ఇవ్వకపోవడం ఒక కారణమైతే పట్టణ ప్రాంతం లోని పెద్దబండ, గొల్లగూడ, ఏఆర్ నగర్, ఇందిరానగర్, పానగల్ అర్బన్‌కాలనీ, లెప్రసీకాలనీ, రిక్షా పుల్లర్స్‌కాలనీ వంటి ప్రాంతాల ప్రజలతోపాటు విలీన గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఇప్పటికీ బహిరంగ ప్రదేశాల్లోనే బహిర్భూ మికి వెళ్తున్నారంటే అతిశయోక్తి కాదు. బహిరంగ ప్రదే శాల్లో బహిర్భూమికి వెళ్తే వచ్చే అనారోగ్యాలపై మునిసిపల్, వైద్య, ఆరోగ్య అధికారులు అవగాహన కల్పించడంతోపాటు ఖాళీ ప్లాట్లలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తే తప్ప వీరు మారే పరిస్థితి కనిపించడం లేదు. విలీన ప్రాంతాల్లో కొంత మంది ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి ఉన్నప్పటికీ అలవాటు ప్రకారం బహిరంగ ప్రదేశాల్లోకే వెళ్తున్నారు.

కాగితాలకే పరిమితమైన షీ-టాయిలెట్స్..

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో షీ-టాయిలెట్లు నిర్మించేందుకు మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఏడాదిన్నర క్రితం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్మాణం అక్టోబర్ 2-2016వరకు పూర్తి చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ మునిసిపల్ అధికారులు మాత్రం సంవత్సరం గడుస్తున్నప్పటికీ షీటాయిలెట్లు ఏర్పాటు చేయటంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పట్టణానికి పలు పనులపై వచ్చే గ్రామీణ మహిళలు మలమూత్ర విసర్జనల కోసం ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వాన్న పరిస్థితుల్లో పబ్లిక్ టాయిలెట్లు

ఇకపోతే పట్టణంలో ఉన్న 9పబ్లిక్ టాయిలెట్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైంది. ఎన్‌జీ కళాశాల సమీపంలో 1, క్లాక్ టవర్ సమీపంలో 1, డీఎంహెచ్‌వో ఆఫీస్ వద్ద 1, బస్టాండ్ సమీ పంలో మూడు, సుభాష్ విగ్రహం వద్ద 1, హాస్పిటల్ వద్ద 1, నెహ్రూ గంజ్‌లో 1చొప్పున పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. అయితే ఇందులో నెహ్రూ గంజ్‌లో ఉన్న ఎబ్లిక్ టాయిలెట్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. టాయిలెట్‌లో కంపు వాసన వస్తుండటంతో ప్రజలు మల మూత్ర విసర్జనకు వెళ్లలేని పరిస్థితి ఉంది.

మరుగుదొడ్ల నిర్మాణంలో లబ్ధిదారుల ఇక్కట్లు

స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.8వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.4వేలు, మొత్తంగా రూ.12వేలు అందుతాయని అధికారులు చెప్పడంతో లబ్ధిదారులు మరుగుదొడ్ల నిర్మాణానికి పునాదులు ప్రారంభించారు. అయితే ఇందులో కొంతమంది నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఉంది. దీనికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఉదాహరణకు అర్బన్ కాలనీలో కొంతమంది పునాదులు పూర్తి చేసుకున్నప్పటికీ తిరిగి పూడ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఒక మచ్చుకు మాత్రమే.

పేటలో 8మరుగుదొడ్ల నిర్మాణం

సూర్యాపేట పట్టణానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వీరి కోసం పట్టణంలో ఎనిమిది మరుగుదొడ్లను నిర్మించారు. రెండు మరుగుదొడ్లు(బ్లూ కలర్ టాయి లెట్స్) మునిసిపాలిటీ నిర్మించగా, మరో ఆరు మరుగుదొడ్లను పేఅండ్‌యూస్ కింద నిర్మించారు. నల్లాలబావి, కొత్తబస్టాండ్, ఖమ్మం క్రాస్‌రోడ్డు, పాతబస్టాండ్‌లో 2, కూరగాయల మార్కెట్లో 1 పే అండ్ యూస్ మరుగుదొడ్లను నిర్మించారు. కొత్తబస్టాండ్ వద్ద కేవలం మహిళలకోసం మరుగుదొడ్లను నిర్మించారు. పట్టణంలో రూ.9లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ మూడు నిర్మించారు. ఇవిగాక గతంలో నిర్మించినవి మూడు ఉన్నాయి.

పేఅండ్‌యూస్ మరుగుదొడ్లు

పట్టణంలో డబ్బులు చెల్లించి వెళ్లే మరుగుదొడ్లు పరిశుభ్రంగానే ఉన్నాయి. ఈ ఆరు మరుగుదొడ్లు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు బ్లూ టాయిలెట్లకు నీటివసతి సరిగా లేదు. నిర్వహణ లేక చుట్టుపక్కల వారికి దుర్గంధం వెదజల్లుతుంది. మునిసిపాలిటీ వారు బ్లూ టాయిలెట్లను కూడా శుభ్రంగా ఉంచితే పరిశుభ్రమైన నగరంగా పేరుపొందుతుంది. సూర్యాపేట పట్టణం ఓడీఎఫ్‌గా ఎంపికవడంతో పాటు అన్ని రకాలుగా పరిశుభ్రంగా ఉందని కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డును కూడా ప్రకటించింది.

స్వచ్ఛత దిశగా కోదాడ

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా బహిరంగ మలవిసర్జన రహితపట్టణాలను తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టాయి. ఈ క్రమంలో ప్రతి మునిసిపాలిటీలో ఆరుబయట మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషిచేస్తున్నాయి. అందులో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సాహించేందుకు రూ.12వేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందజేస్తున్నాయి. కాగా మునిసిపల్ అధికారులు ఆరుబయట మలవిసర్జన జరగకుండా చూసేందుకు అవసరమైన లబ్ధిదారులను గుర్తించి నిర్మాణాలను వేగవంతం చేసి ఆగస్టు 15నాటికి పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేయగా, ఈ క్రమంలో మునిసిపల్ ఉన్నతాధికారులు స్వచ్ఛ దూతలను వార్డులో నియమించి మరుగుదొడ్డి లేని కుటుంబాలను గుర్తించి.. వారినుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాగా, కోదాడ పట్టణంలో 2171 మరుగుదొడ్డి లేని కుటుంబాలను గుర్తించి, వారికి రూ.2కోట్ల 60లక్షల 52వేల నిధులను మంజూరు చేసి, నిర్మాణాలను పూర్తి చేసినట్లు మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు.

చివరి స్థానంలో హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నగరపంచాయతీ స్వచ్ఛభారత్‌లో స్థానం పొందినప్పటికీ స్వచ్ఛతలో మాత్రం ఆఖరి స్థానంలోనే ఉందని పరిశీలకులు పేర్కొంటున్నారు. 2016లో ఓపెన్ డెఫికేషన్(ఓడీఎఫ్)లో హుజూర్‌నగర్‌ను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. పట్టణంలోని 20వార్డుల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సుమారు 2800దరఖాస్తులు రాగా, అందులో 1258 మరుగుదొడ్లను నిర్మించారు. సుమారు రూ.2కోట్ల 46లక్షల 96వేలు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఒక్కో మరుగుదొడ్డికి రూ.12వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. పట్టణంలో 9,742 కుటుంబాలు, 35,850మంది జనాభా 26,468మంది ఓటర్లు ఉన్నారు.


సూర్యాపేటలో..


నల్లగొండలో..


కోదాడలో..

బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత (ఓడీఎఫ్) పట్టణంగా సూర్యాపేట మొదటి దశలో ఉంది. రాష్ట్రంలో సూర్యాపేట, సిద్దిపేట, అచ్చంపేటలను ఓడీఎఫ్ పట్టణాలుగా మొట్టమొదట గుర్తించారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సంకల్పించింది. సూర్యాపేట జనాభా లక్షా15వేలకు పైగా చేరుకుంది. నివాస గృహాలు 20వేల వరకు ఉన్నాయి. సూర్యాపేట మునిసిపల్ పాలకవర్గం 34వార్డు లను పరిశీలించి.. ఏ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి లేదో తెలుసుకున్నారు. సంబంధిత ఇంటి యజమానితో మాట్లాడి దరఖాస్తులను కూడా నింపి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రోత్సహించారు. సూర్యాపేట పట్టణంలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.4వేలు ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.8వేలు అందిస్తోంది. సూర్యాపేటలో 2015-16 సంవత్సరానికి 1700మరుగుదొడ్లను నూతనంగా నిర్మించారు. 2016జూన్ 2న ఓడీఎఫ్ పట్టణంగా సూర్యాపేటను ప్రకటించారు. బలహీనవర్గాల కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు కనీస పెట్టుబడి పెట్టలేని వారు ఎంతోమంది ఉన్నారు. దీంతో మహిళా సమభావన సంఘాల ఆధ్వర్యంలో పెట్టుబడి పెట్టించి మరుగుదొడ్లు నిర్మించారు.





918 మరుగుదొడ్ల నిర్మాణం

స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా భువనగిరి మునిసిపాలిటీలో 918 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. ఇందుకు ఒక్క మరు గుదొడ్డి నిర్మాణంకోసం కేంద్రం రూ.4 వేలు, ప్రభుత్వం రూ.8వేల చొప్పున స్థూలంగా రూ.కోటి 10 లక్షలు వ్యయం చేసాయి. 1084 దరఖాస్తులు రాగా మెప్మా సిబ్బంది నిర్వహించిన సర్వే ఆధారంగా 918 దరఖాస్తులను ఆమోదిస్తు మరుగుదొడ్లు నిర్మించారు. అలాగే మూడు సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతిపాధించినప్పటికీ స్థలం కొరతతో ఒక్క మరుగుదొడ్డికే పరిమితమయ్యారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, ఆస్పత్రులలో లక్ష్యం మేరకు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు.

పెట్రోల్ బంక్‌లలో ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. ఈ నేపథ్యంలో లక్ష్యానికి ఏడాది ముందుగానే జూన్ 16, 2016న భువనగిరి మునిసిపాలిటీ ఓడీఎఫ్ పట్టణంగా అర్హత సాధించింది. అయితే పట్టణంలో మెజారిటీ ప్రాంతాల్లో మాత్రం బహి రంగ మలవిసర్జన పూర్తిగా సమసిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతలో గణనీయమైన మార్పు వచ్చింది. మహిళలు కూడా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మా ణంతో తమ ఆత్మగౌరవం, సామాజిక హోదా పెరిగిందని సంతోషపడుతున్నారు. అయితే బహిరంగ మూత్రవిసర్జన మాత్రం కొనసాగుతూనే ఉంది.

లక్ష్యాన్ని అధిగమిస్తాం



ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పురపాలక సంఘం పరిధిలో అసంపూర్తిగా ఉన్న మరుగు దొడ్ల న్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. దానిలో భాగంగా ప్రతి విభాగం నుంచి టీములుగా ఏర్పాటు చేసి లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. రోజు వారీ పరిస్థితి స్వయంగా వెళ్లి చూసి తెలుసుకు కుంటున్నా. ఈనెల 15లోగా అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లన్నీ పూర్తయ్యేలా పని చేస్తున్నాం. ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి.

- గాడిపల్లి రాజేందర్ కుమార్, మునిసిపల్ కమిషనర్, నల్లగొండ

ఓడీఎఫ్‌గా ప్రకటిస్తేనే నిధులు



నల్లగొండ మునిసిపాలిటీని రాష్ట్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌గా ప్రకటిస్తేనే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు వస్తాయి. దాంతో మరింత అభి వృద్ధి జరిగే అవకాశాలుంటాయి. పట్టణంలో మిగిలి పోయి ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లన్నీ నిర్మించుకు నేలా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈనెల 15లోగా నిర్మాణాలు పూర్తయ్యే అవకాశాలున్నాయి.

- బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, మునిసిపల్ చైర్‌పర్సన్, నల్లగొండ

బిల్లులకోసం ఎదురు చూస్తున్నాం



వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే రూ.12 వేలు ఇస్తామని అధికారులు చెప్పారు. అధికారుల మాటలు నమ్మి మరుగుదొడ్డిని ఏర్పాటు చేసేందుకు పునాది తీయటంతో పాటు గుంతలు కూడా తీయటం జరిగింది. తాపీ మేస్త్రీలకు కూళ్ళు ఇచ్చేందుకు బిల్లుల కొరకు 7 నెలలుగా ఎదురు చూశాం. చివరకు ఆశ వదులుకుని తీసిన గుంతలు కూడా పూడ్చుకున్నాం.

- చింతల లక్ష్మి, అర్బన్ కాలనీ, పానగల్

● బాధ్యతగా తీసుకుంటున్న అధికారులు

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించేందుకు గానూ కేంద్రం రూ.8వేలు, రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగువేల రూపాలయను నిర్మాణంకోసం కేటాయిస్తోంది. తక్కువ స్థలంలో లెట్రిన్‌ను కట్టించుకునేందుకు మునిసిపల్ అధికారులు ప్రత్యేక నమూనాను రూపొందించారు.

● శివారు ప్రాంతాల్లో అధికం

పట్టణంలో విలీనమైన శివారు ప్రాంతాల్లో మరుగుదొడ్లులేని నివాసాలు అధికంగా ఉన్నాయి. అంతేగాక పట్టణంలోని గాంధీనగర్, ఇస్లాంపుర, సీతారాంపురం, బంగారుగడ్డ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ ఆ మరుగును వీధుల్లోని డ్రైనేజీలలో కలుపుతుండటం గమనార్హం.

● లక్ష్యం సాధించిన మునిసిపాలిటీకి సర్టిఫికేట్

మరుగుదొడ్ల నిర్మాణంలో లక్ష్యం సాధించిన మునిసిపాలిటీకి ప్రత్యేక నిధులను సమకూర్చనున్నట్లు ఐటీ, మునిసిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అంతేగాక మరుగుదొడ్ల లక్ష్మాన్ని చేరుకున్న మునిసిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్ ఇవ్వనుంది.

● పట్టణంలో ఇలా..

పట్టణంలోని మరుగుదొడ్లు లేని ఇండ్లలో మరుగుదొడ్డిని నిర్మించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగాచేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల విసర్జనను నిషేధించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల వ్యాప్తిచెందే కలరా, డిఫ్తీరియా, మలేరియా వ్యాధులపై వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో కార్యాచరణ రూపొందించారు.



1976 మే 25 ఏ వారం అవుతుంది?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24 సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని. సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని. సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner 4. Market 5. Minister
ఎ) Master బి) Minister సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిమిషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation 4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5 సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child 4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5 సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు — JOBS

టిఎస్‌సిఏబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఏబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్ల మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్


టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ


22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్

39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం

49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్:
http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification


ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- ✤ అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- ✤ గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- ✤ అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ✤ ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ✦ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- ✦ **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- ✦ **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- ✦ **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ✦ ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ✦ ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్


తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగు వేయండి



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Inorbit Mall 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK Complex బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Central Mall 10.55,2.00,4.25,7.15,10.25
PVR Froum Mall 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur - 10.10,1.10,4.10,7.10,10.10
Asian GPR Multiplex Kukatpally 10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur 10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika 10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
Miraj - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar 10.45,4.15,7.15,10.15
Asian Cinemas 10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas 9.40,10.00,12.40,3.50,6.55,10.00

బ్రహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి


● చకిలం అనిల్‌కుమార్



బ్రహ్మణపరిషత్ సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని బ్రహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బ్రహ్మణ పరిషత్ రాష్ట్రగౌరవ సభ్యుడు చకిలం అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనకబడిన బ్రహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని, ఔత్సాహిక బ్రహ్మణ పారిశ్రామికవేత్తలను ప్రొత్సహిస్తోందన్నారు. బ్రహ్మణసదన్ ఏర్పాటుకు స్థల సేకరిస్తే భవననిర్మాణానికి పరిషత్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ నెల 20న నల్లగొండ జిల్లా కేంద్రంతో తెలంగాణ బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని బ్రహ్మణులంతా సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పరిషత్ పట్టణ అధ్యక్షుడు బోయినపల్లి వెంకటరమణ రావు, నాయకులు చెన్నూరు రంగారావు, మోహన్‌శర్మ, వేణుగోపాల్ రావు, మణిభూషణాచార్యులు, లోకాచార్యులు, శ్రవన్, జగదీష్, చిట్యాల శ్రీనివాసరావు, వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న రవి

మునుగోడు: కోమటిరెడ్డి సోదరుల నాయకత్వంలో 2019 ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌జెండా ఎగుర వేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నారబోయిన రవి అన్నారు. మునుగోడులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను అమలుచేయడం లేదన్నారు. కార్పోరేట్ రంగాలను ప్రోత్సహిస్తూ పేద ప్రజలపై పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ప్రభుత్వం అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలు వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలను కోరారు. సమావే శంలో డీసీసీ కార్యదర్శి వేంరెడ్డి జితేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, మండల కో-ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్‌లు పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చన పూజలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శాంతినగర్ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు లక్ష్మీదేవికి లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ కొనసాగిన పూజాకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు నక్క బుచ్చయ్య, మంగళగిరి జయంత్‌చార్యులు, లక్ష్మమ్మ, తెడ్ల కిరణ్, విష్ణుమూర్తి, నారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.



పుష్పార్చన పూజాకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నీటి కోసం ధర్నా, రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్థులు

చండూరు : కృష్ణాజలాలు అందడంలేదని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, వాణిజ్యసెల్ జిల్లా కన్వీనర్ మంచుకొండ రామూర్తి మాట్లాడుతూ చండూరుకు కృష్ణాజలాలు పంపిణీ చేసే యడవల్లి రిజర్వాయర్‌లోకి మూన్నెళ్లకు పైగా నీటిని విడుదల చేయకపోవడంతో మండలానికి నీటిసరఫరా ఆగిపోయిందని తెలిపారు. హైదరాబాద్ పట్టణానికి, నల్లగొండ ఉదయసముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్న ప్రభుత్వం యడవల్లి చెరువుకు పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయమై గత నెల 20న జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యడవల్లి రిజర్వాయర్‌లోకి నీటిని పంపిణీ చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ షేక్ రషీద్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి అశోక్, మేకల సుదర్శన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, తడకమళ్ళ శ్రీధర్, తిరందాసు శ్రీను, దూస గణేష్, సామ రఘుమారెడ్డి, రాపోలు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా జనరల్ బాడీ మండల సమావేశం

● సబ్సిడీ రుణాలపై దద్దరిల్లిన మండల సభ

● ఎంపీపీ వర్సెస్ కన్నెకల్ ఎంపీటీసీ

● 24 గంటల కరెంట్ వద్దంటూ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

నిడమనూరు: నిడమనూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దాసరి నర్సింహ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో కన్నెకల్ ఎంపీటీసీ ఉయ్యాల నర్సింహగౌడ్ మాట్లాడుతూ ఎస్సీ కులాల సబ్సిడీ రుణాల యూనిట్లు సకాలంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనందున వెనక్కి వెళ్లిపోవడంతో లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. రుణాల మంజూరులో అక్రమాలు జరిగాయని, అక్రమాలకు ఎంపీపీ, అధికారులు కారణమని ఆయన ఆరోపించారు. అనంతరం ఎంపీపీ దాసరి నర్సింహ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు మండల సభకు విధిగా హాజరు కావాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎంపీటీసీ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ భూరికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వెనిగండ్ల, గుంటిపల్లి సర్పంచులు కట్టెబోయిన గోవర్ధన్‌యాదవ్, మేరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఐహెచ్‌ఎల్, ఇంకుడు గుంతల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని అధికారులను ప్రశ్నించారు.



ఎంపీపీ, ఎంపీటీసీ వాగ్వాదం.

అనంతరం సభలో 24 గంటల కరెంటు వద్దంటూ తీర్మానం చేశారు. రెండు విడతలుగా 12గంటలు సరఫరా చేయాలని కోరారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కూడా సభ తీర్మానం చేసింది. అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సభకు వినిపించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటాచారి, మార్కెట్ చైర్మన్ కొప్పోలు అనసూర్య, ఏవో పియతంకుమార్, వైద్యాధికారి డాక్టర్ గీతావాణి, ఏఈలు వరలక్ష్మి, గ్రీష్మారెడ్డి, లతీఫ్, సర్పంచులు చిత్రం చంద్రయ్య, సత్యపాల్, ఉన్నం శోభ, మండారి శివ, ఎంపీటీసీలు రాయపాటి లలిత, ఒంటెద్దు సునిత, కంచి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మాత్రలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ రాంశెట్టి

నాంపల్లి: విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బోయపల్లి రాంశెట్టి సూచించారు. నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది సహకారంతో ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వినోద్‌రెడ్డి, సీహెచ్‌వో వెంకటేశం, ఆధ్యాపకులు బి.సైదులు, కె.వెంకన్న, కేఎల్.నర్సింహారావు, ఈ.రజినీకాంత్, ఎస్.శ్రీనివాస్. ఈ.సంపత్‌రావు, ఎ.శిరీష, పి.ప్రసన్నలత పాల్గొన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి



భిక్షాటన జరుపుతూ నిరసన వ్యక్తం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఏళ్లతరబడి నిధుల విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జిలను ప్రతి నెలా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గద్దల వెంకటేశ్, సర్నాల వెంకన్న, వినోద్ యాదవ్, శివ, అనిల్, అజయ్, మధు, శంకర్, రమేష్, సాగర్ పాల్గొన్నారు.

కోదండరాం అరెస్టు అప్రజాస్వామికం

మిర్యాలగూడ అర్బన్ : అమరవీరుల స్ఫూర్తియాత్రలో భాగంగా నిజమాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొపెసర్ కోదండరాం అరెస్టును టీజాక్ కన్వీనర్ నల్లా అంజయ్య ఖండించారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బిక్కనూరు పోలీసులు అరెస్టు చేసిన కోదండరాంను బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అమవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డేగ వీటీ, మనోజ్, హఫీజ్, సాగర్ ఉన్నారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

నాంపల్లి: ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎదుళ్ల యాదగిరి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ నేతృత్వంలో చేస్తున్న పోరాటాలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, లేనిఎడల ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉధ్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఎంఎస్ఎఫ్ విద్యాసంస్థల బంద్‌కు తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి అధ్యక్షుడు కోరె సాయిరాం మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో గాదెపాక సురేందర్, ఎదుళ్ల కోటేష్, గాదెపాక నవీన్, వంగూరి శివ, గడ్డం కోటేష్, ఎదుళ్ల శ్రీనివాసులు, కత్తుల మహేష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు గాదెపాక వేలాద్రి, ఎదుళ్ల రాములు, గాదెపాక రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు

ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మునుగోడు రూరల్: గ్రామాల్లో పరిశుభ్రత పాటించి, అంటురోగాలు రాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పులిపలుపుల గ్రామంలో స్వచ్ఛభారత్‌మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎంపీడీవో సీతాకుమారి, సర్పంచ్ కంభంపాటి వెంకటయ్యలతో శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నాటిన హరితహారం మొక్కలను పరిశీలించారు. గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, కార్యదర్శి జానకి రాములు, ఏపీవో శంకర్, చంద్రకళ, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

హాలియా: మండల కేంద్రం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6,7,8 తరగతులోని 343 మంది విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి రెండు జతల యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలను, సన్నబియ్యంతో వండిన మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, రవీందర్, శ్రీనివాస్, అమృతయ్య, దుర్గానాయక్, హెమీమా, యూసుఫ్‌అలీ, జియావుద్దీన్, చంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛ భారత్ ర్యాలీ

నార్కట్‌పల్లి: స్వచ్ఛ భారత్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లిలో పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ ఆవశ్యకతను తెలిపే బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ విసర్జన చేయరాదని, నినదించారు. ఈ కార్యక్రమంలో తీగల యాదయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆదర్శంగా ఆశాజ్యోతుల ఫౌండేషన్ యువత


నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం

చింతలపాలెం: నిరుపేద కుటుంబాల నుంచి కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించారు. జీవితంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏ పేద విద్యార్థి పడకూడదన్న ఉద్దేశంతో తమ చుట్టూ ఉన్న పేదవారికి సాయం అందిస్తున్నారు దొండపాడు సెయింట్ ఆన్స్ పాఠశాలలో 2002-03లో పదో తరగతి యువకులు. అదే దృక్పదంతో వృద్ధులకు చేయూతనిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మండలంలోని దొండపాడు, గుడిమాల్కాపురం గ్రామాలకు చెందిన మెట్టు వెంకటరామిరెడ్డి, పిడుగు నరేష్, మేడిశెట్టి నర్సింహారావు, బోడ విజయ్‌కుమార్, పాతకోటి వెంకటరెడ్డి, గోళ్ల బ్రహ్మారెడ్డి, తాడేపల్లి వెంకయ్య, తోడేటి వేంకటేశ్వర్లు ఒక గ్రూపుగా ఆశాజ్యోతుల ఫౌండేషన్‌ను ఏర్పాటుచేశారు. సంపాదనలో కొంత డబ్బును ట్రస్టులో జమచేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువకులకు డిజిటల్ ఇండియా విజన్‌పై అవగాహన కల్పిస్తున్నారు.


బస్టాండ్ సమీపంలో కొలతలు తీసుకుంటున్న డీఈఈ పోశయ్యలింగం

డిపో అభివృద్ధి మాస్టర్‌ప్లాన్‌పై కదలిక

● నార్కట్‌పల్లిలో రోడ్డు వెడల్పుతో కోల్పోయే ఆస్తుల గుర్తింపు కొలతలు ● వెడల్పు తర్వాతే మాస్టర్ ప్లాన్ అమలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నార్కట్‌పల్లి: ఆర్టీసీలో చారిత్రక నేపథ్యం ఉన్న నార్కట్‌పల్లి డిపో అభివృద్ధిపై ఎట్టకేలకు కదలిక వచ్చింది. డిపో అభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయంటూ ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆలస్యంగానైనా స్పందించారు. పట్టణంలో రోడ్డు వెడల్పు జరిగితే డిపోకు చెందిన స్థలం, కోల్పోనున్న ఇతరత్రా నిర్మాణాలపై ఆర్టీసీ నల్లగొండ డివిజన్ డీఈఈ పోశయ్యలింగం శుక్రవారం సర్వే నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు మధ్య నుంచి ఇదే శాఖ ఇప్పటికే మార్కింగ్ చేసిన స్థలం వరకు కొలతలు తీసుకున్నారు. డిపో అభివృద్ధికి మూడేళ్ల క్రితం రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌కు రోడ్డు వెడల్పు ముడిపడి ఉండటంతో మళ్లీ మాస్టర్‌ప్లాన్ నమూనాలో కొన్ని మార్పులు చేయనున్నారు. పట్టణంలో రోడ్డు వెడల్పుకు సంబంధించి ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి అధికారిక నోటీసులు అందిన తర్వాతే తుది మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ ప్రచారం కలకలం సృష్టిస్తున్న తరుణంలో తాజాగా ఆర్టీసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శుక్రవారం కొలతలు సేకరించడంతో స్థానిక వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది.

● ఆకారంలో ఘనంగా బోనాల పండుగ


ఆకారంలో బోనాలు తీసుకెళుతున్న మహిళలు

శాలిగౌరారం: శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో అందంగా అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అయితగోని సునీత, సర్పంచ్ వలిశెట్టి చంద్రకళ, ఎం పీటీసీ వలిశెట్టి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

'కోదండరామ్ అరెస్టును ఖండించాలి'

నకిరేకల్: కామారెడ్డి జిల్లాలో టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్రలో పోలీసులు అప్రజాస్వామికంగా టీజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్‌ను అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని టీజేఏసీ జిల్లా కోఆర్డినేటర్ గాజుల శ్రీనివాస్, నియోజకవర్గ కో కన్వీనర్ అంబటి చిరంజీవి కోరారు. సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తు న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న వారిపై కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు

అసైన్డ్ భూములపై వాస్తవాలు తేల్చాలి: ఎమ్మెల్యే


నకిరేకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్: నకిరేకల్‌లో ఉన్న అసైన్డ్ భూములపై రెవెన్యూ అధికారులు విచారణ చేసి వాస్తవాలు తేల్చాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ లింగాల మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గతంలో నకిరేకల్‌లో సుమారు మూడు వేల ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. ఆ భూములు కొంత మందికి పట్టాలు ఇవ్వగా చేతులు మారినందున గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ భూముల లెక్కలను అధికారులు నిగ్గు తేల్చాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, రెండు గురుకుల పాఠశాలలకు హిందూ, ముస్లిం, క్రైస్తవులకు శ్మశాన వాటికలను స్థలం సమస్య ఉందన్నారు. అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించితే ఈ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పట్టణంలోని డివైడర్ల మధ్యలో లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.24 కోట్లు అవసరమన్నారు. దీనికి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వ ఆమోదానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ పెండెం ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలమ్మ, ఎంపీడీవో సురేష్, తహశీల్దార్ రాజు, సూపరింటెండెంట్ వాహబ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● 'ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య'


చెర్వుగట్టులో విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్వుగట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంలను, స్వచ్ఛందంగా అలుగుబెల్లి వివేకానంద రెడ్డి అందజేసిన షూలను శుక్రవారం విద్యార్థులకు ఎంపీపీ పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల రమణ, ప్రధానోపాధ్యాయురాలు రజిత, రేగట్టె శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కట్టంగూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తహసీల్దార్ వెంకటేశం కోరారు. కట్టంగూరులోని సరస్వతీ రైస్‌మిల్లు ఆవరణలో శుక్రవారం జరిగిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జానీ షరీఫ్, వీఆర్వోలు వహీద్, ప్రశాంత్, మల్లికార్జున్, నరసింహా రావులు పాల్గొన్నారు. .

సర్వాయి పాపన్న వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూరు: మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో ఈనెల 17న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న మూడవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గౌడసంఘం నాయకులు శుక్రవారం కట్టంగూరులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నా యకులు ఎర్ర వెంకన్న, జారగోని శ్రీను, పెద్ది యాదగిరి, ఎర్ర రాములు, సూరిబాబు, వెంకన్న, సైదులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాంల పంపిణీ

కట్టంగూరు: కట్టంగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, ఎస్ఎంసీ చైర్మన్ గుండు పరమేశ్, వైస్‌చైర్మన్ నేతి విజయ, సైదులు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నేను రాజు నేనే మంత్రి
-వెంకటేశ్వర - జయ జానకి నాయక

చిట్యాల

సుజన - ఫిదా

వర్గీకరణకై ఎంఎస్ఎఫ్ బంద్ విజయవంతం


చిట్యాలలో బంద్ నిర్వహిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

శాలిగౌరారం: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలిగౌరారంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించమని మూడేళ్ల నుంచి పోరాడుతున్నా పరిష్కారం లభించలేదన్నారు. వెంటనే వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొప్పుల కిరణ్, నాయకులు బోడ అరుణ్‌కుమార్, బట్ట కరుణాకర్, సైదులు, బోడ సతీష్ పాల్గొన్నారు.

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ ను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చిట్యాలలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిట్యాలలో విద్యాసంస్థల బంద్‌నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపూరి గణేష్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశంలోనే వర్గీకరణ బిల్లును అమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల కృష్ణ, ఏర్పుల నరేష్, చేపూరి పరమేష్, సిర్పంగి శేఖర్, నవీన్‌లు పాల్గొన్నారు

నకిరేకల్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం విద్యాసంస్థలు బంద్‌చేయించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాచర్ల సైదులు, మాచర్ల సుదర్శన్, బోడ అరుణ్, కొత్తపల్లి ప్రశాంత్, చింతప్రవీణ్, సాయి, నవీన్, ప్రవీణ్‌లు పాల్గొని వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేవపెట్టాలని కోరారు.

చినుకు పడితే చిత్తడి



వర్షంతో చిత్తడిగా మారిన సామ్యతండ రహదారి

మిర్యాలగూడ రూరల్: చిన్నపాటి వర్షం కురిస్తే గ్రామీణ రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. మండలంలోని తుంగపాడు గ్రామపంచాయతీ సామ్యతండకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. వర్షాకాలం వస్తే తండాకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీరు గుంతలలో నిలిచిపోవడంతో రోడ్డుపై రాత్రివేళల్లో ద్విచక్ర వాహనాలపై వారు ప్రమాదానికి గురౌతున్నట్లు తండా వాసులు పేర్కొంటున్నారు. అధికారులకు, నాయకులకు పలుమార్లు విషయాన్ని వివరించినప్పటికీ సమస్యను పరిష్కరించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● చకిలం అనిల్‌కుమార్



బ్రాహ్మణపరిషత్ సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బ్రాహ్మణ పరిషత్ రాష్ట్రగౌరవ సభ్యుడు చకిలం అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనకబడిన బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని, ఔత్సాహిక బ్రాహ్మణ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తోందన్నారు. బ్రాహ్మణసదన్ ఏర్పాటుకు స్థల సేకరిస్తే భవననిర్మాణానికి పరిషత్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ నెల 20న నల్లగొండ జిల్లా కేంద్రంతో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని బ్రాహ్మణులంతా సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పరిషత్ పట్టణ అధ్యక్షుడు బోయినపల్లి వెంకటరమణరావు, నాయకులు చెన్నూరు రంగారావు, మోహన్‌శర్మ, వేణుగోపాల్ రావు, మణిభూషణాచార్యులు, లోకాచార్యులు, శ్రవన్, జగదీష్, చిట్యాల శ్రీనివాసరావు, వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి



ఎస్‌బీఐ బ్యాంకులో రైతులను సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది

వేములపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి బ్యాంకుల ద్వారా అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సురేష్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో పలువురు రైతులను సన్మానించి రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బ్యాంకు పరిధిలోని ప్రతిరైతు బ్యాంకులో ఖాతా పొంది ఉండి ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాన్ని సద్వినియోగించుకోవడంతో పాటు వ్యవసాయ పరికరాలకు అందిస్తున్న రుణసదుపాయాన్ని కూడా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జడ రాములు యాదవ్, గౌరు లింగమ్మ, పాల్వాయి శంకర్, మునగాల అలువేలు, రాంచంద్రారెడ్డి, వల్లపుదాసు యాకూబ్, పాలుట్ల బాబయ్య, పిట్టల అనిల్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఈశ్వర్, సత్యనారాయణ రెడ్డి, పాండు, శంకరయ్య, మేఘనాథ్, షాహినా సుల్తానా, జానయ్య, అన్నపూర్ణ, ధనుంజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష పుష్పార్చన పూజలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శాంతినగర్ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు లక్ష్మీదేవికి లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కొనసాగిన పూజాకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు నక్క బుచ్చయ్య, మంగళగిరి జయంత్‌చార్యులు, లక్ష్మమ్మ, తెడ్ల కిరణ్, విష్ణుమూర్తి, నారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.



పుష్పార్చన పూజాకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

వాడి వేడిగా జనరల్ బాడీ మండల సమావేశం

- సబ్సిడీ రుణాలపై దద్దరిల్లిన మండల సభ
- ఎంపీపీ వర్సెస్ కన్నెకల్ ఎంపీటీసీ
- 24 గంటల కరెంట్ వద్దంటూ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

నిడమనూరు: నిడమనూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దాసరి నర్సింహ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో కన్నెకల్ ఎంపీటీసీ ఉయ్యాల నర్సింహగౌడ్ మాట్లాడుతూ ఎస్సీ కులాల సబ్సిడీ రుణాల యూనిట్లు సకాలంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనందున వెనక్కి వెళ్లిపోవడంతో లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. రుణాల మంజూరులో అక్రమాలు జరిగాయని, అక్రమాలకు ఎంపీపీ, అధికారులు కారణమని ఆయన ఆరోపించారు. అనంతరం ఎంపీపీ దాసరి నర్సింహ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు మండల సభకు విధిగా హాజరు కావాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎంపీటీసీ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. తహసీల్దార్ మండడి నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ భూరికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వెనిగండ్ల, గుంటిపల్లి సర్పంచులు కట్టెబోయిన గోవర్ధన్‌యాదవ్, మేరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఐహెచ్‌ఎల్, ఇంకుడు గుంతల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని అధికారులను ప్రశ్నించారు.



ఎంపీపీ, ఎంపీటీసీ వాగ్వాదం.

అనంతరం సభలో 24 గంటల కరెంటు వద్దంటూ తీర్మానం చేశారు. రెండు విడతలుగా 12గంటలు సరఫరా చేయాలని కోరారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కూడా సభ తీర్మానం చేసింది. అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సభకు వినిపించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటాచారి, మార్కెట్ చైర్మన్ కొప్పోలు అనసూర్య, ఏవో పియతంకుమార్, వైద్యాధికారి డాక్టర్ గీతావాణి, ఏఈలు వరలక్ష్మి, గ్రీష్మారెడ్డి, లతీఫ్, సర్పంచులు చిత్రం చంద్రయ్య, సత్యపాల్, ఉన్నం శోభ, మండారి శివ, ఎంపీటీసీలు రాయపాటి లలిత, ఒంటెద్దు సునిత, కంచి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు సన్మానం



పులిచర్లలో రైతులను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు

పెద్దవూర: మండలంలోని పులిచర్ల ఎస్‌బీహెచ్ బ్యాంకు పరిధిలో సకాలంలో రుణాలు చెల్లించి ఆదర్శంగా నిలిచిన ఉత్తమ రైతులను బ్యాంకు అధికారులు శుక్రవారం శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వీవీఎస్ మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీమాఫీ పొందాలని సూచించారు. సన్మానం పొందిన వారిలో సర్పంచ్ రమావత్ టమ్మా, గజ్జల లింగారెడ్డి, కంకణాల మోహన్ రెడ్డి, దేవసాని పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి



భిక్షాటన జరుపుతూ నిరసన వ్యక్తం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఏళ్లతరబడి నిధుల విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జిలను ప్రతి నెలా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గద్దల వెంకటేష్, సర్పాల వెంకన్న, వినోద్ యాదవ్, శివ, అనిల్, అజయ్, మధు, శంకర్, రమేష్, సాగర్ పాల్గొన్నారు.

కోదండరాం అరెస్టు అప్రజాస్వామికం

మిర్యాలగూడ అర్బన్ : అమరవీరుల స్ఫూర్తియాత్రలో భాగంగా నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అరెస్టును టీజాక్ కన్వీనర్ నల్లా అంజయ్య ఖండించారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బిక్కనూరు పోలీసులు అరెస్టు చేసిన కోదండరాంను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అమవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డేగ వీటీ, మనోజ్, హఫీజ్, సాగర్ ఉన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలి

● డీవైఎఫ్ఐ

మిర్యాలగూడ అర్బన్: ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న అర్హత గల ఉపాధ్యాయులకు కనీస వేతన చట్ట ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎండి అంజద్ డిమాండ్ చేశారు. స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రైవేటు ఉపాధ్యాయుల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. అనుభవాన్ని బట్టి ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రూ.18వేల వరకు వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు ఎర్రబెల్లి నాగేశ్వరరావు, బాబునాయక్, అశోక్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

హాలియా: మండల కేంద్రం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6,7,8 తరగతులోని 343 మంది విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి రెండు జతల యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలను, సన్నబియ్యంతో వండిన మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, రవీందర్, శ్రీనివాస్, అమృతయ్య, దుర్గానాయక్, హేమీమా, యూసుఫ్‌అలీ, జియావుద్దీన్, చంద్రయ్య, బాస్కర్, రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, హిమవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరిలో శ్రావణమాస పూజలు

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చిలకమర్రి మురళీధరాచార్యులు మహిళలచే కుంకుమార్చన నిర్వహించారు. శ్రావణమాసంలో ప్రతి ఏటా రెండో శుక్రవారం ఆనవాయితీగా ఆలయంలో పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చవ్వా బ్రహ్మానందరెడ్డి, చవ్వా నాసర్‌రెడ్డి, శాగం కోటిరెడ్డి, రాపోలు సోమయ్య, బొగిరెడ్డి కోటిరెడ్డి, రాచమళ్ల అంజనేయులు, నాగేండ్ల నాగలక్ష్మమ్మ, శాగం పద్మ, శాగం మంగమ్మ, నాగేండ్ల శాంతమ్మ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

SS CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30


జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణా పుష్కరాలకు నేటికి ఏడాది...


● ప్రస్తుతం



● పుష్కరసమయం..


● నాగార్జునసాగర్

పవిత్ర కృష్ణానదికి పుష్కరాలకు నేటికి సరిగ్గా ఏడాది పూర్తయింది. గతేడాది ఇదే రోజున సాగర్ పైలాన్ కాలనీలోని శివాలయం వద్ద వీఐపీ ఘాట్ వద్ద భక్తుల సందడి కనబడింది. నాడు మైకుల హోరు, అధికారులు అనౌన్స్‌మెంట్లు, కృష్ణమ్మ పరవళ్లు, ఎక్కడ చూసినా పోలీసు బందోబస్తుతో ఉన్న ఈ ప్రదేశం కళకళలాడింది.

భద్రం...
బీ కేర్‌ఫుల్

పట్టణంలో సెల్ మానియా పెరుగుతోంది. చాలా జాగ్రత్తగా నడవాల్సిన రోడ్డుపై సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. ప్రమాదకరంగా, రద్దీ ఉన్న ప్రదేశాల్లో కూడా మహిళలు, యువకులు ఫోన్ మాట్లాడుతూ రోడ్లు దాటుతున్నారు. సెల్ మాట్లాడుతూ వాహనాలు నడపడమే కాదు.... రోడ్లు దాటడమూ ప్రమాదమే... జాగ్రత్త బీ కేర్‌ఫుల్.... ఇకనైనా రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు, రోడ్లను నడిచి దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.








చెట్టుకు స్థానచలనం


● ఇలా పెకిలించారు...

అభివృద్ధి పేరుతో చెట్లను నరికివేయడం వల్ల, అటవీ విస్తీర్ణం తగ్గి వాతావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యం సీఎం కేసీఆర్ తెలంగాణకు హరితహారం పథకాన్ని చేపట్టి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాక నాటిన మొక్కలను సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఇదిలా ఉంటే మొక్కలను నాటడం తర్వాత ఉన్న చెట్లను నరికివేయకుండా ఉండేందుకు జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంతో చెమటోడ్చారు. కేవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మినీస్టేడియం నిర్మాణ పనులు చేపడుతున్నారు. క్రీడా మైదానంలో 400మీటర్ల ట్రాక్, క్రికెట్ ప్లేగ్రౌండ్, హాకీ, వాలీబాల్, బాస్కెట్ బాల్ కోర్టులను తయారుచేయనున్నారు. ఈ మేరకు ఎక్స్‌కవేటర్‌తో పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఉన్న చెట్లను నరికి వేయకుండా వాటిని వేర్లతో సహా తీసి వేరే ప్రాంతంలో విద్యార్థులు నాటారు.


● వేరే చోటుకు తరలిస్తూ...


● తిరిగి నాటాక...